

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా





సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 06 | సంచిక 161 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 08, మే 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# అవకాశవాదం అంతరించాలి







స్వార్థం నశించాలి నిస్వార్థం పెంపొందించాలి

సమాజ రక్షణ కోసం పాటుపడుతున్నది ముమ్మాటికీ న్యాయస్థానాలే

ఆపరేషన్ సింధూర్ సక్సెస్ చేసిన భారత యుద్ధవీరులు.. అధికార నారిమణులు

ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన భారత సైనిక దళాలు

ఉగ్రవాదులు రెచ్చగొట్టినందునే భారత్ ప్రతికారం తీర్చుకుంది

గిచ్చి కయ్యం పెట్టుకుంటే ఫలితం ఇలాగే ఉంటది

దేశ రాజకీయాల్లో 7 మే 2025 చిరస్థాయిగా నిలిచిపోతుంది

ఉగ్రవాదం అవకాశవాదమై దాడులు చేయిస్తే ప్రతి దాడులు ఇంతకంటే ఘోరంగా ఉంటాయి

భారత సరిహద్దులను ఒక్కసారిగా అప్రమత్తం చేసిన సైనిక అధికారులు

దాడులు..ప్రతి దాడులు..శాశ్వత పరిష్కార మార్గం లేదా !

డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

స్వార్థం నశించాలి నిస్వార్థం పెంపొందించడానికి ప్రధాన సూక్తిని భారత దేశ ప్రజలు అలవర్చుకోవాలని డాక్టర్ బరిగెల శివ పిలుపునిచ్చారు. ఉగ్రవాదాన్ని నశింపజేయడంలో భారత సైనికుల ప్రతిభ అద్భుతం... అమోఘం ....అచెంచలనీయం... అనితర సాధ్యం అన్నారు. ఆపరేషన్ సింధూర్ తో ఉగ్రవాద సంస్థలకు చెందిన తొమ్మిది స్థావరాలను భారత యుద్ధ వైమానిక దళాలు రాత్రికి రాత్రి పేల్చివేయడం అఖండ విజయమన్నారు. స్వార్థంతో పహల్గాం దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు భారతీయులైన సామాన్యులను, టూరిస్టులను 28 మందిని కిరాతకంగా హతమార్చడం భారతదేశమంతా ఒక్కసారిగా కన్నీరు మున్నీరైందన్నారు. దొడ్డిదారిన ,దొంగ దారిన దేశ సరిహద్దుల్లో చొరబడి ఉగ్రవాదాన్ని బలపరుచుకోవాలని సామాన్య భారతీయుల ప్రాణాలను తీసిన ఉగ్రవాద స్థావరాలను మట్టి కనిపించడంలో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఐక్యంగా దేశ ప్రతిష్టతను చాటారన్నారు. పహాల్గాం దాడిని ప్రతిష్టంగా తీసుకున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ ఉగ్రవాదులకు ఉగ్రవాద సంస్థలకు భారత దేశ పవర్ ఎలా

- మిగతా 2లో..





## ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

సైన్యానికి మనో ధైర్యం ఇచ్చేలా నేడు ర్యాలీ

అసతయ ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు

ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి

24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్

ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు

అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సిఎం రేవంత్

2

## ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం

పహల్గామ్‌కు భారత్ ప్రతీకార దాడి

కేబినేట్ సమావేశంలో ప్రధాని మోడీ వివరణ

**న్యూఢిల్లీ,మే7(జై భీమ్ న్యూస్):**

పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి సంబంధించి బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ దాడి గురించి ప్రధాని మోడీ సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు- తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమై దాడిగా 'ఆపరేషన్ సిందూర్'ను అభివర్ణించారని సమాచారం. పీఓకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది. ఈ క్యాబినెట్ మీట్ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఇదిలా ఉంటే.. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సంగతి తెలిసిందే. ఇక, ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధి కారులు ప్రపంచ దేశాలకు వివరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్టు- అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి సమాచారం అందించారు. మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాలపై దాడి చేయలేదని స్పష్టం చేసింది. ఈమేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శితో .. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దభోల్ మాట్లాడారు.ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో సేదదీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారు. ముఖ్యంగా జంటల్లో పురుషులను వేరు చేసి.. వారిని మతం అడిగి మరీ కాల్చి చంపారు. ఉగ్రమూక టార్గెట్ చేసిన జంటల్లో అప్పటికి ఆరు రోజుల క్రితమే పె÷-ళ్లైన నవవధూవరులు వినయ్ నర్వాల్, హిమాన్షి ఉన్నారు. -టె-్రరిస్టులు వినయ్‌ను హత్య చేయగా.. అతడి మృతదేహం వద్ద గుండెలవిసేలా రోదిస్తున్న హిమాన్షి చిత్రం దేశం మొత్తాన్ని కుదిపేసింది. వినయ్ నేవీ అధికారి కూడా. ఈ ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన మహిళల ప్రతీకారానికి చిహ్నంగా దీనిని చూడొచ్చు. యోధులకు పెట్టే వీరతిలకం అనే అర్థం కూడా దీనిలో ఉంది.







## భారత సైనిక పాటవానికి సెల్యూట్

ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుదముట్టించాల్సిందే: కెసిఆర్

**హైదరాబాద్,మే7(జై భీమ్ న్యూస్):**


భారత సైన్యం ప్రదర్శించిన తన సైనిక పాటవానికి ఒక భారతీయుడుగా తాను గర్వపడుతున్నాని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ఉగ్రవాదం, ఉన్మాదం ఏరూపంలో ఉన్నా.. ఏ దేశంలో వున్నా.. ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే తప్ప లాభం చేకూర్చేదికాదు. ఉగ్రవాదం అంతం కావాల్సిందే అని కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో పాజిటివ్‌గా ఆలోచించే ప్రపంచ శక్తులన్నీ ఏకమై, ఉగ్రవాదాన్ని అంతమొందిస్తేనే శాంతి సామరస్యాలు నెలకొంటాయి. భారత సైన్యం ఎంత విరోచితంగా దాడులు చేసిందో అంతే అప్రమత్తంగా వుండి దేశరక్షణలో మేమెవరికి తీసిపోము అన్నట్టుగా వారికి శక్తి సామర్థ్యాలుండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.

## ఓ వైపు ఆపరేషన్ సింధూర్

మరోవైపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్

**న్యూఢిల్లీ,మే7(జై భీమ్ న్యూస్):**

పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్న వేళ... 'ఆపరేషన్ సిందూర్'పేరిట భారత్ మెరుపు దాడులతో గట్టి సమాధానం ఇచ్చింది. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ తామూ దాడులు చేస్తామని ప్రేలాపనలు పేలుతోంది. మరోవైపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సంక్షోభ సమయంలో పౌరులు ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో అన్న అంశంపై అవగాహన కల్పించాలని కేంద్రహోం శాఖ నిర్ణయించింది. దానిలో భాగంగా దేశవ్యాప్తంగా సాయంత్రం నాలుగు గంటలకు మాక్ డ్రిల్స్ ప్రారంభమయ్యాయి. ఈ మాక్ డ్రిల్స్‌లో పాల్గొనాలని ఆయా జిల్లా అధికార యంత్రాంగాలు, సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోమ్‌గార్డ్స్, ఎన్‌సీసీ కోర్, ఎన్ఎస్ఎస్, నెహ్రూయువ కేంద్ర సంఘటన్, కాలేజ్‌లు, స్కూల్ విద్యార్థులకు ఇప్పటికే కేంద్రం పిలుపునినిచ్చిన సంగతి తెలిసిందే.దేశవ్యాప్తంగా 244 జిల్లాల్లోని 259 లొకేషన్లలో మాక్ డ్రిల్స్ నిర్వహించారు. దాదాపు 50 సంవత్సరాల తర్వాత దేశ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్ చేపట్టడం గమనార్హం. కార్గిల్ యుద్ధ సమయంలో అవి సరిహద్దు జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్



వంటి సరిహద్దు రాష్ట్రాలకే పరిమితం అయ్యాయి. ఈ సారి మాత్రం దేశవ్యాప్తంగా కీలక ప్రదేశాల్లో వీటిని నిర్వహిస్తున్నారు. శత్రు యుద్ధ విమానాలు, క్షిపణులు, డ్రోన్లు దూసుకొస్తున్న వేళ ప్రజల సన్నద్ధత కోసం వీటిని నిర్వహిస్తున్నారు. ఇందులో సైరన్ అత్యంత కీలకమైంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సైరన్ మోతలు వినిపించాయి.

సమస్యలపై సమరంగా జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠినంగా శిక్షిస్తాం







**సామాన్యుల రక్షణకు విగాథం కలిగించొద్దు**
**ప్రజల రక్షణ పోలీస్ బాధ్యత**
**ఉన్నతాధికారుల సూచనతో కఠినంగా వ్యవహరిస్తాం**
**కేయూ బాలమిత్ర పోలీస్ ఇన్స్పెక్టర్ రవికుమార్**

**వరంగల్ క్రైమ్ జై భీమ్ న్యూస్:-**

కాకతీయ బాలమిత్ర పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో భద్రతా చర్యలు కఠినంగా చేపడుతున్నామని కేయూ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ రవికుమార్ తెలిపారు.వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రదేశాల మేరకు బుధవారం పలు బహిరంగ ప్రాంతాలను తన పోలీస్ సిబ్బందితో చుట్టుముట్టి గాలింపు చర్యలు చేపట్టారు.గోపాలపురం చెరువు కట్టకాడ 8 మందిని గోపాల్ పురం జంక్షన్ వద్ద 8 మందిని.యాదవ నగర్, డబ్బాలు క్రాస్ వద్ద 11 మందిని మొత్తంగా ఇతర ప్రాంతాలలో కలిపి30 మందిని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వాళ్లను అదుపులోనికి తీసుకున్నారు.ఈ విధంగా స్టేషన్ పరిధిలోని అన్ని కాలనీలలో విస్తృతమైన గాలింపులు చేపడతామని సీఐ రవికుమార్ హెచ్చరికలు జారీ చేశారు.గాలింపులలో ప్రధానంగా అనుమానాస్పదమైన వ్యక్తులు మద్యం సేవిస్తున్న వ్యక్తులు అసాంఘిక శక్తులు ప్రజారక్షణకు విఘాతం కలిగిస్తున్న వాళ్లను పూర్తిగా కట్టడి చేస్తామని హామీ ఇచ్చారు.శాంతియుతమైన వాతావరణంలో ప్రజలు జీవించడానికి పోలీసుల పట్ల పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజలకు పూర్తి భరోసా విశ్వాసం నమ్మకం కల్పించబడే విధంగా ప్రతిరోజు బహిరంగ ప్రదేశాలను పర్యటిస్తూ,పరిశీలిస్తూ ఉంటామని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ప్రజారక్షణకు విఘాతం కలిగిస్తూ మద్యం సేవించడం నేరమని దానిని పూర్తిగా బహిష్కరిస్తున్నామన్నారు. ముఖ్యంగా యువత సన్మార్గంలో నడవాలని సూచిస్తూ వేసవి దినాల్లో ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్ భద్రత వలయంలో కాకతీయ బాలమిత్రుల పోలీస్ స్టేషన్ను కొనసాగించుటకు అహర్నిశలు కృషి చేస్తామని అందులో భాగంగానే ఉన్నతాధికారుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వాళ్ళ ఆలోచన సూచనలకు, అనుగుణంగా ప్రజారక్షణకు కట్టుబడి పని చేస్తామని హామీ ఇచ్చారు. ఇకనుండి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పూర్తిగా మానేయాలని లేదంటే పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించక తప్పదని ప్రత్యక్షంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ రవికుమార్‌తో ఎస్సై రవీందర్ మరో ఎస్సై పాటు పాటు క్రైమ్ పోలీస్ సిబ్బంది స్టేషన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

**హైదరాబాద్,మే7(జై భీమ్ న్యూస్):**

'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్,హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు,ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు- ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు- సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు- భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ- సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్‌లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# అవకాశవాదం అంతరించాలి

మొదటి పేజీ తరువాయి

ఉంటుందో రుచి చూపించారన్నారు. భారత పౌరుల జోలికి భారత సైనికుల జోలికి వస్తే ఎంత కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందో ఆపరేషన్ సింధూర్ తో ఉగ్రవాద సంస్థలకే కాకుండా ప్రపంచ దేశాలన్నిటికి బలమైన సాంకేతాన్ని ఇచ్చారన్నారు. భారత సరిహద్దుల్లో భారత సైన్యంపై ఉగ్రవాదులు ప్రతిసారి దాడులకు పాల్పడినట్లయితే భారత సైన్యంతో ఉగ్రవాద సంస్థలను పూర్తిగా ధ్వంసం చేసి నామరూపం లేకుండా చేయగల శక్తి సమర్థతలు భారత సైన్యానికి పుష్కలంగా ఉన్నాయన్నారు. ప్రతిసారి భారత సరిహద్దుల్లో అల్లర్లకు గాని దాడులకు గాని మారణ హెూమానికి గాని ఉసిగోల్పుతున్నది ఉగ్రవాద సంస్థలేనన్నారు. దాడులను ఎంత నియంత్రించాలని భారత సైన్యం ప్రయత్నిస్తున్నప్పటికిని ఉగ్రవాదులు రెచ్చిపోతుండడంతో ప్రతి దాడుల తీవ్రత పెరుగుతుందన్నారు. చరిత్ర స్థాయిలో ఒకేసారి 9 ఉగ్రవాద సంస్థలను ధ్వంసం చేయడం భారత సైనిక దళాల అఖండ విజయంగా చెప్పుకోవాలన్నారు. భారత దేశాన్ని తక్కువ అంచనా వేస్తే పరిస్థితులు మరింత కఠినంగా ఉంటాయని ఉగ్రవాద సంస్థలను భారత సైనిక దళాలు హెచ్చరిస్తు న్నాయదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులపై కొనసాగించిన దాడిలో ఉగ్రవాద సంస్థలను ధ్వంసం చేయడం పట్ల జై భీమ్ సంస్థ అధినేతగా కేంద్ర ప్రభుత్వానికి ఉగ్రవాద సంస్థలను ధ్వంసం చేసిన సైనిక దళాల నారీమణులైన అధికారులకు సైనికులకు,సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నానన్నారు. భారత దేశం ఐక్యతను చాటి చెప్పి ఉగ్రవాదాన్ని అంతం చేయడంలో పోరాటపటిమను కనపరిచిన సైనిక దళాల సిబ్బందిని,అధికారులను ప్రత్యేకించి అభినందనలు తెలుపుతూ ఘనంగా కీర్తించాలన్నారు. కనుకపాటు నిద్ర లేకుండా రాత్రింబగళ్లు దేశ రక్షణ కోసం ఎండ, చలి ,మంచు, వర్షాన్ని, లెక్కచేయకుండా కొండలలో, గుహలలో, లోయలలో, భయంకరమైన, రక్షణలేమిస్తావరాలలో, భారతదేశం తరఫున రక్షనాయుధాలుగా పనిచేస్తున్న జవాన్లకు అధికారులకు భారత సైనిక దళాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఉగ్రవాదుల దాడులు ఎప్పుడు ఎటువైపు నుండి సంభవిస్తాయో తెలియక భయభ్రాంతులతో జీవిస్తున్న భారతదేశ ప్రజలకు అన్నివేళలా అండగా నిలుస్తామని ధైర్యాన్నిస్తున్న భారత సైనిక దళాల అధికారులకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ లో భాగంగా దేశంలోని అన్ని రాష్ట్రాలలో అసాంఘిక శక్తుల ఆగడాలను ఇతర దేశాల వ్యక్తులను ముందస్తుగానే గమనించి వాళ్లను అదుపులోనికి తీసుకొని ఆయా ప్రభుత్వాల ద్వారా రాష్ట్రాలకు రక్షణ కల్పిస్తూనే శక్తి వంచన లేకుండా కృషిచేసి హఠాత్తుగా ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేయడం,ధ్వంసం చేయడంలో సైనిక దళాల అధికారులను సైన్యాన్ని అప్రమత్తం చేయడంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ తన ప్రతిభను, చరిత్రను చాటుకున్నారన్నారు. భారతదేశం గర్వించే విధంగా ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు పెద్దదిక్కుగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోడీ ఉగ్రవాద సంస్థలను ధ్వంసం చేసి పహల్గంలో చనిపోయిన కుటుంబాలకు ఆత్మశాంతి చేకూర్చబడే విధంగా గర్వాన్ని తెచ్చిపెట్టారన్నారు. ప్రధాని మౌనం వెనుక ఇంతటి రహస్యమైన శక్తిని కూడగట్టుకొని ఉగ్రవాద సంస్థలపై ఉక్కు పాదం మోపినందుకు దేశ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారన్నారు. భారతదేశాన్ని, దేశ ప్రజలను రక్షించుకోవడం ఎంత ప్రాముఖ్యమో ఉగ్రవాదుల సంస్థలను ధ్వంసం చేశాక ప్రజలకు స్పష్టంగా అర్థమవుతుందన్నారు. దేశ ఐక్యతను చాటడంలో 150 కోట్ల మంది జనాభా మనోభావాలను ఐక్యపరిచే విధంగా దేశంలోపల రాజకీయాలను బలపరచడం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సరిసమానమైన శక్తియుక్తులను ప్రదర్శిస్తూ దేశ భద్రతకు కారణమైన రీతిగా దేశంలోబల ప్రజలకు సంపూర్ణ రక్షణ కల్పించబడే విధంగా కృషి చేయాలని మనస్ఫూర్తిగా తెలిపారు. దేశం విచ్ఛిన్నతను కోరుకున్న ఉగ్రవాదులపై ఉక్కు పాదం మోపిన భారత సైనిక అధికారులను ఎంతగా పొగిడిన తనివి తీరదన్నారు. దేశం కష్టకాలంలో ఉందని ప్రతి భారతీయ పౌరుడు స్వతహాగా స్వీయ రక్షణ కోసం సిద్ధపడాల్సిన అవసరం ఉందన్నారు. నామమాత్రానికి దేశంపై కపటమైన ప్రేమ చూపించే నాయకుల వల్ల దేశానికి చాలా ప్రమాదం వాటిల్లే ఆస్కారం ఉందన్నారు. యుద్ధ ప్రాతిపదికన ప్రణాళికలను సిద్ధం చేసి ఉగ్రవాదుల కుట్రలను తిప్పికొడుతూ దాడులకు ప్రతి దాడులు 100 రేట్లు ఉంటాయని నిరూపించడంలో ప్రధాన భూమిక పోషించిన భారత సైనికులదే ఈ అఖండ విజయమని పొగడ్తలతో ముంచెత్తారు. దేశాన్ని, దేశ నైతిక విలువలను, దేశ సమాన హక్కులను, దేశ రక్షణ విలువలను, దేశ శాంతి భద్రత విలువలను, దేశ ఆర్థిక విలువలను, దేశ సర్వమతాల సమాన హక్కు విలువలను, అనునిత్యం కాపాడుకోవడంలో భారత దేశ యువత భారత సరిహద్దుల్లో సైనిక దళాలు ఉగ్రవాదులపై ప్రదర్శించిన ఐక్యతను ప్రదర్శిస్తూ మనకు మనమే స్వతహాగా దేశ రక్షణలో పాలి భాగస్తులం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు రక్షణగా నిలుస్తున్న ప్రభుత్వాలకు అండగా ఉంటామని దేశంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అంతా దేశ భద్రత కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. మనలో మనకు ఎన్ని విభేదాలు ఉన్నా ఉగ్రవాదంతో పోరాడుతున్న సందర్భంలో సంపూర్తిగా కల్మషం లేకుండా భారత సైన్యానికి భారత సైనిక అధికారులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వానికి సహకరించాల్సినదేనని ఘంటాపదంగా చెప్పారు.

# పేదోడికి దక్కని ఇందిరమ్మ ఇండ్లు

**ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకున్నది ప్రజా సంక్షేమ పథకాలు బుక్కటానికా?**
**మరి పేదల పరిస్థితి ఇంతేనా?**
**ఆలోచన చేయండి ప్రజలారా?**
**పేదలకు రావాల్సిన సొమ్ము ప్రజాప్రతినిధుల పాలు**
**మండలంలో ప్రజాప్రతినిధులకు ఫలహారంగా మారిన ఇందిరమ్మ ఇండ్లు**
**బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు రఘువంశీ గౌడ్**

**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**



నిరుపేదలైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయకుండా అధికార పార్టీ నాయకులే పంచుకుంటున్నారని బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం రఘువంశీ గౌడ్ అన్నారు.మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దాదాపుగా 1600 పైచిలుకు ఆశవహులు దరఖాస్తు చేసుకున్నార న్నారు.ఇంత వరకు వీటిపై ఆదికారుల దగ్గరి నుంచి గాని ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదన్నారు.ఐనవోలు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని చాలామంది నిరుపేదలు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారన్నారు. గ్రామంలో ఎంత మందికి ఇస్తున్నారో ఎన్ని వచ్చాయో కూడా కనీస సమాచారం కూడా ఇవ్వకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు.ప్రభుత్వ పథకాలు గ్రామంలోని నిజమైన అర్హులకు మాత్రమే అందాలి గాని కాంగ్రెస్ నాయకులకే పంచుకుంటూ పోతే మాత్రం వారికీ ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ తరుపున ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉంటామని రఘువంశీ హెచ్చరించారు.

# క్రీస్తు హతసాక్షి ప్రవీణ్ పగడాల

**వరంగల్ క్రైస్తవ సంఘాల భారీ ర్యాలీ**
**హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలి**
**కేసును పున:విచారించాలి**
**పహాల్గాం దాడిలో మరణించిన కుటుంబాలకు రక్షణగా నిలవాలి**






**హనుమకొండ జై భీమ్ న్యూస్:**

క్రైస్తవులపై జరుగుతున్న దాడులను తక్షణమే నిర్మూలించబడే విధంగా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని ఉమ్మడి వరంగల్ జిల్లా క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం భారీ శాంతిరాలిని నిర్వహించారు. పాస్టర్. ప్రవీణ్ పగడాల. మరణానికి సంతాపంగా పెహల్గామ. కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాదుల దాడిని. ఖండిస్తూ కాశ్మీర్లో మరణించిన వారి మరణానికి సంతాపంగా శాంతిర్యాలిని.తెలంగాణ రాష్ట్రం లోని హనుమకొండలో. క్రైస్తవ హక్కుల రక్షణ సమితి. హనుమకొండ జిల్లా అధ్యక్షులు.రెవ. సింగారపు రాజు.స్థానిక.గ్రేటర్ వరంగల్ పాస్ట ర్స్ ఫెలోషిప్. అన్ని ఫెలోషిప్స్ అన్ని సంఘాల ఆధ్వర్యంలో ఘనముగా శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది. క్రైస్తవ హక్కుల రక్షణ సమితి తరపున అనేక. మంది అధిక సంఖ్యలో క్రైస్తవులు. పాల్గొనడం జరిగింది. క్రైస్తవ హక్కుల రక్షణ సమితి తరపున పాల్గొన్న నాయకులు. క్రైస్తవ హక్కుల రక్షణ సమితి వ్యవస్థాపకలు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్. బిషప్ డా జన్ను యిర్మీయా. నేషనల్ ట్రెజరర్. మాట్ల రాజుగారు. చీఫ్ అడ్వైజర్ రెవ. %ఖ%. అశోక్ పాల్.ఉమ్మడి వరంగల్ జిల్లా. ఇంచార్జ్. ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్. రెవ. %గ్రా%.విలియం కేరి. ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్. రెవ. గడ్డం ప్రతాప్ . నేషనల్ కల్చరల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ. పాస్టర్. జన్ను జోషి బొయాజ్. నేషనల్ అడ్వైజర్. రెవ. జన్ను ఏసు పాదం. నేషనల్ అడ్వైజర్. రెవ.జన్ను ఏసన్న . నేషనల్ అడ్వైజర్.రెవ. మత్తయి. నేషనల్ ఉపాధ్యక్షులు. వరంగల్ జిల్లా అధ్యక్షులు. రెవ. డా. జూపక యాకూబు. నేషనల్ అడ్వైజర్ .రెవ. ఆర్ వి రత్నం..ఆర్గనైజింగ్ సెక్రటరీ. రెవ.జన్ను ఆరోగ్యం. పాస్టర్ సిహెచ్ కృపాల్. ఆర్గనైజింగ్ సెక్రెటరీ గు%శీ%టుకు రమేష్ రెవ.బి. కరుణాకర్. హనుమకొండ జిల్లా .ఎలుకతుర్తి మండల అధ్యక్షులు. పాస్టర్ ప్రేమ్. క్రైస్తవహక్కుల రక్షణ సమితి.నేషనల్.రాష్ట్ర. ఉమ్మడి జిల్లా నాయకులు అనేకులు పాల్గొన్నారు. అత్యద్భుతముగా దేవుడు ఈ శాంతిర్యాలిని దిగ్విజయంగా జరిగించినారు. నిర్వహించబడిన భారీ శాంతి ర్యాలీ ద్వారా దేవుడు మహిమ పొందాలని క్రైస్తవులు ప్రార్థన చేశారు.ఐక్యతతో కలిసి చేయడానికి ముందుకు వచ్చిన అన్ని ఫెలోషిప్స్ వారికి. సంఘాల.బిషపు. పాస్టర్లకు రెవరెండ్ . ప్రత్యేక వందనాలు ఈ ర్యాలీ నిర్వహణలో ప్రధాన భూమిక పోషించిన. అందరిని దేవుడు దీవించును గాక.

## ఆపరేషన్ సింధూర్ సక్సెస్.. దేశ వ్యాప్తంగా సంబురాలు

శ్రీనగర్: పహల్గమ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్ తీవ్రవాదులు స్థావరాలను లక్ష్యంగా చేసుకొని భారత వాయు సైన్యం బాంబులతో దాడి చేసింది. ఆపరేషన్ సింధూర్ పేరుతో పాక్ తీవ్రవాదుల అడ్డాలపై దాడులు చేయడంతో వంద మంది ఉగ్రవాదులు చనిపోయినట్టు సమాచారం. పాక్ ఉగ్రవాదుల స్థావరాలపై భారత సైన్యం దాడి చేయడంతో యావత్ దేశం వ్యాప్తంగా సంబురాలు చేసుకుంటుంది. రాజస్థాన్, జమ్ము కశ్మీర్, పంజాబ్ రాష్ట్రాలలో స్థానికులు పటాసులు పేలువడంతో భారత్ మాతా కీ జై, జైహిందూ అంటూ సంబురాలు చేసుకున్నారు. ఎల్ఒసి వెంట కాల్పుల మోత మోగుతుండడంతో సరిహద్దు గ్రామాల ప్రజల భయంతో వణికిపోతున్నారు. పాక్, భారత్ సైనికులు సరిహద్దుల వెంట కాల్పులకు తెగపడుతుండడంతో ఎల్ఒపిలో ఉన్న గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పాక్, భారత సైనికుల మధ్య భీకర పోరు కొనసాగుతోంది.

# సంపాదకీయం

## ముందడుగు వేయని 'స్టార్టప్'

భారతదేశంలో అధిక శాతం మంది స్వయం ఉపాధి రంగంలో ఉపాధి పొందుతున్నారు. ఇది ప్రపంచంలోనే అత్యధికమని ఐఎస్ఒ నివేదించింది. ఒకరి మీద ఆధారపడకుండా స్వయం ఉపాధి చూసుకోవాలి అని మన నేతలు నిత్యం చేసే ప్రచారాన్ని చూసి ఇది మంచిది అని అనుకోడానికి లేదు. ఎందుకంటే భారతదేశంలో ముఖ్యంగా స్వయం ఉపాధి రంగం దారుణంగా ఉంది. స్వయం ఉపాధి రంగం లో స్థిరపడాలనుకునే వారికి ప్రోత్సాహం ఉండదు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ వ్యవస్థలలో భారతదేశం అగ్రగామిగా ఉండేది. ప్రతి సంవత్సరం వేలాది కొత్త ఆలోచనలతో, వెంచర్లు, ప్రణాళికలు ఉద్భవిస్తున్నాయి. స్టార్టప్ ఇండియా వంటి ప్రభుత్వ చొరవతో ప్రోత్సహించబడిన సహాయక వాతావరణం ఉన్నప్పటికీ, అద్భుతమైన సంఖ్యలో స్టార్టప్‌లు ఒకటి రెండు సంవత్సరాలకు మించి మనుగడ సాగించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయి. దాదాపు 80% - 90% భారతీయ స్టార్టప్‌లు మొదటి ఐదు సంవత్సరాలలోపు మూసివేయబడుతున్నాయని. 8 శాతం మాత్రమే దశాబ్దం దాటి మనుగడ సాగిస్తున్నాయి అని పరిశ్రమ డేటా వెల్లడిస్తుంది. ఈ వైఫల్యాల మూల కారణాలపై ఇటీవల లోతైన పరిశోధన క్లిష్టమైన సర్వే, నిజ నిర్ధారణ కమిటీలు, నిర్లక్ష్యం చేయబడిన ప్రాథమికాలను వెల్లడిస్తుంది. ఉత్పత్తి మార్కెట్ ఫిట్ లేకపోవడం, అనేక స్టార్టప్‌లు తమ సమర్పణలను నిజమైన మార్కెట్ అవసరాలకు సమలేఖనం చేయడంలో విఫలమవుతాయి. వినూత్న ఆలోచనలు తరచుగా తమ సమయానికి చాలా ముందుండటం లేదా లక్ష్య జనాభాకు అసంబద్ధంగా ఉండటం ద్వారా మార్క్‌ను కోల్పోతాయి. పేలవమైన ఆర్థిక ప్రణాళిక, అసమర్థమైన నగదు ప్రవాహ నిర్వహణ, ప్రారంభ దశ ఆదాయ అంచనాలలో అతిగా చూపించడం, ఆశావాదం స్థిరమైన కార్యకలాపాలకు దారితీస్తాయి.అసమర్థ నాయకత్వం, కోర్ టీంలో సఖ్యత లేకపోవడం, ఆలోచనల్లో సారూప్యత లేకపోవడం, బృంద సంఘర్షణలు, వ్యవస్థాపకులు తరచుగా నిర్ణయం తీసుకోవడంలో ఇబ్బందిపడుతున్నారు. స్టార్టప్ ప్రధాన భాగాన్ని బలహీనపరుస్తున్నారు. తగినంత నిధులు లేకపోవడం లేదా తప్పుదారి పట్టించడం, స్టార్టప్‌లు తగినంత మూలధనాన్ని సేకరించడం లేదా నిధులను దుర్వినియోగం చేయడం వలన అకాల స్కేలింగ్ లేదా కార్యాచరణ విచ్ఛిన్నం సంభవిస్తాయి. బలహీనమైన మార్కెటింగ్, కస్టమర్ సముపార్జన వ్యూహా లు, బలమైన బ్రాండింగ్, లక్షిత ప్రచారం లేకుండా అనేక స్టార్టప్‌లు పోటీ మార్కెట్లలో పట్టు సాధించడంలో విఫలమవుతాయి.నియంత్రణ, సమ్మతి సవాళ్లు, నిపుణుల మార్గదర్శకత్వం లేకుండా భారతదేశం సంక్లిష్టమైన చట్టపరమైన దృశ్యాన్ని నావిగేట్ చేయడం తరచుగా వైఫల్యాలకు దారితీస్తుంది. సాంకేతికత ఉత్పత్తి, అభివృద్ధి సమస్యలు, సాంకేతిక నైపుణ్యం లేకపోవడం, పేలవమైన స్కేలబిలిటీ తరచుగా ఉత్పత్తి విశ్వసనీయతను అలాగే వినియోగదారు సంతృప్తిని దెబ్బతీస్తాయి. సరికాని స్కేలింగ్ వ్యూహాలు, స్థిరమైన కార్యాచరణ పునాది లేకుండా చాలా వేగంగా లేదా చాలా నెమ్మదిగా స్కేలింగ్ చేయడం వల్ల అవకాశాలు లేదా ఆర్థిక ఇబ్బందులకు దారితీస్తుంది. కస్టమర్ ఫీడ్ బ్యాక్‌ను నిర్లక్ష్యం చేయడం, వినియోగదారు ఇన్‌పుట్‌ను విస్మరించడం, ఫీడ్ బ్యాక్ ఆధారంగా పునరావృతం చేయడంలో విఫలమవడం నిష్క్రమణ, గందరగోళానికి దారితీస్తుంది. తీవ్రమైన మార్కెట్ పోటీ, తమను తాము వేరు చేసుకోలేని స్టార్టప్‌లు బాగా నిధులు సమకూర్చుకున్న లేదా మరింత వినూత్నమైన పోటీదారులకు నష్టపోతాయి. పేలవమైన నియామకం, బృంద నిర్మాణం, బలహీనమైన టీం డైనమిక్స్, అస్పష్టమైన పాత్రలు తక్కువ ధైర్యం, అసమర్థతకు దారితీస్తాయి. మార్కెట్ సామర్థ్యాన్ని తప్పుగా అంచనా వేయడం, సమగ్ర పరిశోధన లేకుండా అతిగా సంతృప్త లేదా తక్కువ డిమాండ్ ఉన్న మార్కెట్లలోకి ప్రవేశించడం వల్ల పనితీరు తగ్గడం వలన నిష్క్రమణ జరుగుతుంది.భారతదేశం ఫ్లిప్‌కార్ట్, జొమాటో, పెటిఎం వంటి యునికార్న్‌ల విజయగాథలు ఉన్నప్పటికీ అధిక వైఫల్య రేటు వాస్తవిక ప్రణాళిక, క్రమశిక్షణతో కూడిన అమలు, నిరంతర మార్కెట్ తక్షణ అవసరాన్ని హైలైట్ చేస్తుంది. ఔత్సాహిక వ్యవస్థాపకులకు సందేశం స్పష్టంగా ఉంది. ఆవిష్కరణ మార్కెట్ వాస్తవాలపై ఆధారపడి ఉండాలి. బలమైన నాయకత్వం ద్వారా మద్దతు ఇవ్వాలి. అలాగే దృఢమైన ఆర్థిక కార్యాచరణ వ్యూహాలపై నిర్మించబడాలి. స్వభావ రీత్యా భారతీయులు రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడనివారు, స్వార్థపరులు, దురాశపరులు. ఇలాంటి లక్షణాలు కొత్త వెంచర్‌కు అసురక్షిత వాతావరణాన్ని సృష్టిస్తాయి. వాస్తవానికి బ్యాంకులు, ప్రైవేట్ పెట్టుబడిదారుల నుంచి నిధులు పొందడం ఒక సమస్య. ప్రభుత్వ మద్దతు కేవలం ప్రచారం తప్ప ఆచరణలో శూన్యం. కొత్త ఆలోచనలు ప్రోత్సహించడానికి ఎటువంటి వ్యవస్థ లేదు. భారతీయ ప్రజలు కొత్త ఉత్పత్తులను అంగీకరించరు. స్టార్టప్‌ల వైపు నుండి, ఇందులో పాల్గొన్న వ్యక్తులు వారు అందించే దానికంటే డబ్బుపై ఎక్కువ శ్రద్ధ వహిస్తారు. పని ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఉండదు. పని సంస్కృతి చెత్తగా ఉంటుంది, కంపెనీ పట్ల విధేయత లేదు. వ్యవస్థాపకుడు ఉద్యోగుల పట్ల, ఉద్యోగులు యజమాని పట్ల విధేయత చూపరు. క్లుప్తంగా చెప్పాలంటే, భారతదేశానికి మెదడు లేదు, శక్తి లేదు, పర్యావరణం లేదు లేదా కొత్త ఆలోచనలను పెంపొందించడానికి వాటిని లాభదాయక వ్యాపారాలుగా మార్చడానికి డబ్బు లేదు.

## అందుకే ఎల్ఇటి క్యాంపుపై తొలి దాడి చేశాం

న్యూఢిల్లీ : ఉగ్రవాదులకు పాకిస్తాన్ అండగా నిలుస్తుందని విదేశాంగ సెక్రటరీ విక్రమ్ మిస్త్రీ తెలిపారు. ఏప్రిల్ 22న పహల్గామ్ లో భారత పర్యటకులపై ఉగ్రదాడి జరిగిందని, ఈ దాడిలో 26 మంది కన్నుమూశారని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పై భారత విదేశాంగ శాఖ, రక్షణ శాఖ ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ ఉగ్రదాడి వెనుక లాష్కరే తోయిబా కుట్ర ఉందని మండిపడ్డారు. లాష్కరే తోయిబా అనుబంధ సంస్థ టిఆర్ఎఫ్ ఈ దాడి చేసిందని విక్రమ్ స్పష్టం చేశారు. దాడి చేశామని సోషల్ మీడియాలో టిఆర్ఎఫ్ ప్రకటించిందన్నారు. ఉగ్రవాదులకు పాకిస్తాన్ అండగా నిలువడంతో ఆ దేశంపై దౌత్య, వాణిజ్య పరమైన ఆంక్షలు విధించామన్నారు. చాలా కాలం నుంచి పాకిస్తాన్ ఉగ్రవాదులను ప్రోత్సహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జమ్మూ కశ్మీర్ లో అభివృద్ధిని అడ్డుకునేందుకే ఉగ్రదాడి జరిగిందని, కశ్మీర్ ఆర్థికాభివృద్ధిని అడ్డుకునేందుకు తీవ్రవాదులు దాడి చేశారని మిస్త్రీ పేర్కొన్నారు.నియంత్రణ రేఖ నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న ముజఫరాబాద్ లోని ఎల్ఇటి క్యాంపుపై తొలి దాడి చేశామని రక్షణ శాఖ అధికారులు వెల్లడించారు. ఎల్ఒసిలోని బింబల్ క్యాంపులో దాడి చేశామని, ఇక్కడే లాష్కరే తోయిబా ఉగ్రవాదులకు ట్రైనింగ్ దుయ్యబట్టారు. పాకిస్తాన్ లోని సర్జల్ క్యాంపుపై దాడి చేశామని, సర్జల్ క్యాంప్ ఎల్ఒసికి 8 కిలోమీటర్ల దూరంలో ఉందని, ముర్కిదే క్యాంపుపై దాడి చేశామని, ఇక్కడ నుంచి ముంబై పేలుళ్లకు ప్లాన్ చేశారని, కసబ్ ఇక్కడే ట్రైనింగ్ తీసుకున్నారని రక్షణ శాఖ అధికారులు వివరించారు. జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఫోన్ చేశారు. సరిహద్దులో భద్రతపై ఒబర్ అబ్దుల్లాతో అమిత్ షా చర్చించారు. ప్రజల కోసం అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పహల్గమ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకొని భారత వాయు సైన్యం బాంబులతో దాడి చేయడంతో వంద మంది తీవ్రవాదులు హతమైనట్టు సమాచారం.

# అనారోగ్యాన్ని 'కొని' తెచ్చుకోవద్దు!

మండు వేసవికాలం. రంగురంగుల మామిడి పండ్లతో మార్కెట్లు కళకళలాడు తుంటాయి. "పళ్లల్లో రారాజు" అని ముద్దుగా పిలుచుకునే ఈపండు కోసం అందరూ ఎదురుచూస్తుంటారు. అయితే, ఈమధ్యకాలంలో "అంతా మాయాబజార్" అన్న చందంగా, సహజ సిద్ధంగా కాకుండా కృత్రిమ పద్ధతుల్లో మామిడి పండ్లను త్వరగా పండించేస్తున్నారు. ఇలాంటి "పైపూతలు" పూసిన పండ్ల వల్ల ప్రజల ఆరోగ్యం ఆగమవుతున్నదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మార్కెట్‌కు వచ్చిన మామిడి పండ్లు మంచివా? లేదంటే కృత్రిమంగా పండించినవా? వాటిని ఎలా గుర్తించాలన్న విషయంలో ప్రజలకు సరైన అవగాహన లేదు. దీంతో అనారోగ్యాన్ని 'కొని'తెచ్చుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో బంగనపల్లి, నీలం, రసం, తోతాపురి, బేనిషన్ వంటి రకాలకు మంచి పేరుంది. కానీ, నాసిరకం పండ్లను గుర్తించక అనారోగ్యం బారినపడుతున్నారు. మామిడి కాయలను "నిమిషాల్లో నిప్పులు కక్కేలా" పండించడానికి వ్యాపారులు ఎక్కువగా వాడుతున్న రసాయనం కార్బైడ్, దీనినే కాల్షియం కార్బైడ్ అని కూడా అంటారు. ఇది చూడటానికి పైకి మెత్తగా లోపల వెన్నపూస అన్నట్లు తెల్లగా లేదా బూడిద రంగులో ఉంటుంది. ఈ కార్బైడ్‌ను మామిడి కాయల మధ్యలో పెట్టి నీళ్లు చల్లితే చాలు, అగ్గి రాజుకున్నట్టు ఎసిటిలీన్ అనే వాయువు విడుదలవుతుంది. ఇది సహజంగా పండ్లు పండడానికి కారణమయ్యే ఇథిలీన్ వాయువును పోలి ఉన్నప్పటికీ, అసలు సిసలైంది కాదు, అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. కొంతమంది వ్యాపారులు తక్కువ ఖర్చు ఎక్కువ లాభం అనే సూత్రంతో నిషేధిత రసాయనమైన ఇథిఫోన్‌ను కూడా అధిక మోతాదులో వాడుతున్నారు. ఈ రసాయనాన్ని మామిడి పండ్లు ముగ్గేందుకు ప్రత్యక్షంగా ఉపయోగించడానికి అనుమతి లేదు. ఇది కూడా ఇథిలీన్‌ను విడుదల చేస్తుంది, కానీ దీని అధిక వినియోగం పండ్ల నాణ్యతనుమట్టి కొట్టేలా చేస్తుంది, ఆరోగ్యానికి 'చేటు చేస్తుంది. ఇథిఫోన్‌ను పొడి రూపంలో చిన్న సాచెట్‌లలో ప్యాక్ చేసి పండ్లతో నేరుగా సంబంధం లేకుండా ఉపయోగించవచ్చు. ఈ సాచెట్‌లు ఇథిలీన్ గ్యాస్‌ను విడుదల చేస్తాయి. తద్వారా పండ్లు పండుతాయి. అయితే, ఇథిఫోన్‌ను నేరుగా పండ్లపై చల్లడం లేదా అధిక మోతాదులో ఉపయోగించడం ఆహార భద్రత ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఎఐ) నిబంధనలకు విరుద్ధం. ఎఫ్ఎస్ఎస్ఎఐ చట్టాల ప్రకారం కాకుండా విరుద్ధంగా వీటిని వాడితే "మూల్యం చెల్లించక తప్పదు". ఈ విషయంలో కోర్టులు కూడా కాల్షియం కార్బైడ్ వాడకాన్ని తీవ్రంగా పరిగణించాయి. ఢిల్లీ హైకోర్టు దీన్ని విషం ఇవ్వడం తో సమానమని "తీర్పు చెప్పింది". ఇతర రాష్ట్రాల కోర్టులు కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించాయి. కార్బైడ్, ఇథిఫోన్ వంటివాటితో పండించిన మామిడి పండ్లను తింటే ఆరోగ్యం గుల్లనే అవుతుంది. కార్బైడ్‌లో ఆర్సెనిక్, ఫాస్పరస్ వంటి విషపు కుంపట్లు ఉంటాయి. వీటి ప్రభావంతో తలనొప్పి, కళ్లు తిరగడం, వికారం, వాంతులు, కడుపు నొప్పి, అతిసారం వంటి సమ స్యలు చుట్టుముడతాయి. దీర్ఘకాలికంగా ఇది నాడీ వ్యవస్థను కుప్పకూల్చే ప్రమాదం ఉంది. గర్భిణులు, పిల్లలపై దీని ప్రభావం ఉంటుంది. ఇంకా చర్మంపై దద్దుర్లు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కడుపులో మంట వంటి ఇబ్బందులు కూడా ఉంటాయి. ఇది కాలేయం, మూత్రపిండాలపై ప్రభావం చూపుతుంది.దీన్ని గుర్తించేదెలా?అన్న సందేహం ఎవరికైనా వస్తుంది. సహజంగా పండిన పండ్లు ఒకే రంగులా ఉండదు, అక్కడక్కడ కొద్దిగా ఆకుపచ్చగా ఉంటాయి. కృత్రిమంగా పండించినవి మాత్రం మెరుగు పెట్టినట్టు ఒకే రంగులో మెరిసిపోతుం టాయి. సహజ పండ్లకు నోరూరించే తీయటి వాసన ఉంటుంది, కానీ వీటికి అంత వాసన ఉండదు, లేదా రసాయనాల ముక్కు చీదుకునే వాసన వస్తుంది. సహజ పండ్లు మెత్తగా ఉంటే, కృతిమపండ్లు పైకి మెత్తగా ఉన్నా లోపల రాయిలా గట్టిగా ఉంటాయి. కొన్నిసార్లు వాటిపై నల్లటి మచ్చలు కూడా కనిపిస్తాయి.రుచిలో కూడా తేడా ఉంటుంది, సహజ పండ్లు పూర్తిగా తియ్యగా ఉంటే, వీటికి రుచి అంతగా ఉండదు లేదా పుల్లగా అనిపించవచ్చు. ఒకవేళ మీరు పొర పాటున ఇలాంటి పండ్లను కొంటే, వాటిపై ఉండే రసాయనాలను కొంత వరకు తగ్గించడానికి నీటితో బాగా కడగడం, ఉప్పు నీటిలో, వెనిగర్ లేదా బేకింగ్ సోడా ద్రావణంలో నానబెట్టడం వల్ల ఉపరి తలంపై ఉండే రసాయనాలు కొంత వరకు పనిచేస్తా యి. కానీ పూర్తిగా తొలగించలేమన్నది గుర్తుంచు కోవాలి. అధికారులు కూడా కృత్రిమపండ్లు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మార్కెట్లలో విరివిగా నాణ్యత పరీక్షలు చేయాలి.ప్రజలకు కూడా సరైన అవగాహన కల్పించాలి. ఇది ప్రభుత్వాల బాధ్యతగా భావించాలి.



# విజ్ఞత కోల్పోతున్న ట్రోల్ దాడులు

కాశ్మీర్‌లో జరిగిన ఉగ్ర దాడిలో భర్తను కోల్పోయిన హిమాన్షి, తండ్రిని కోల్పోయిన ఆరతి మీనన్‌పై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వ్యక్తిత్వ హననం జరుగుతున్నది. భర్త వినయ్ నర్వాల్ మృతదేహం ముందు కూర్చుని విలపిస్తున్న హిమాన్షి నర్వాల్ ఫోటో ప్రపంచమంతా వైరల్ అయ్యింది. ఆ ఫోటో ఒక్కటి చాలు! దేశమంతటా ఉగ్రవాద వ్యతిరేకత వెల్లువెత్తడానికి. తండ్రిని కోల్పోయిన కేరళకు చెందిన ఆరతి మీనన్ తన పిల్లలను కాపాడుకున్న తీరు మానవత్వం వున్న ప్రతి ఒక్కరిని కన్నీరు కార్చేలా చేసింది. మన రాష్ట్రానికి చెందిన చంద్రమౌళిని మోకాళ్ళపై కూర్చోబెట్టి భార్య, కూతురు ఎదురుగానే తలలోకి బుల్లెట్లు దించిన తీరును వారు చెబుతుంటే మన ఎదురుగానే జరిగినంత భీతి కలిగింది. ఈ తల్లులు ఇంత శోకంలో కూడా దేశ హితం కోసం ఏది చెప్పాలో, ఏది చెప్పకూడదో విచక్షణతో మాట్లాడారు. శాంతి కావాలి, ఉగ్రవాదాన్ని అంతం చేయండి, చంపిన వారు ముస్లింలే కానీ తిరిగి వెనక్కి రావడానికి సహాయపడిన వారు కూడా ముస్లింలే, కాల్చిన వారి మతాన్ని బట్టి వ్యవహరించకండి.. అని గొప్పగా హితవు పలికారు. మన దేశ గౌరవాన్ని మరో మెట్టు ఎక్కించారు. ఇలాంటి మహోన్నతులపై ఉన్మాదం తలకెక్కిన ముష్కరులు సభ్య సమాజం సిగ్గుపడేలా, నాగరికతను సింధూ నదికి దూరంగా విసిరేసేలా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. వారు ఉగ్రవాద బాధితులన్న సానుభూతి, మహిళలన్న విజ్ఞత కోల్పోయి నీచాతినీచంగా ట్రోల్ చేస్తున్నారు. హిమాన్షిపై చేసిన ఒక క్రూరమైన పోస్టు "ఈనీ కూడా చంపితే అప్పుడు సపోర్టు చేసేది తురకలకి", "ఇదే తన భర్తను చంపడంలో సహాయం చేసింది". ఆరతి మీనన్‌పై కూడా ఇలాంటి ఘోరమైన పోస్టులు పెడుతున్నారు. సాయుధ ఉగ్రవాదులు వారి ఆత్మీయులను బలిగొంటే, ఈ సోషల్ మీడియా ఉగ్రవాదులు వారి వ్యక్తిత్వాన్ని, వాక్ స్వాతంత్ర్యాన్ని, దేశం పట్ల వారి నిబద్ధతను బలి తీసుకుంటున్నారు. ఉన్మాదం తలకెక్కిన వారి చేతిలో వున్న ఆయుధాలే కాదు, సామాజిక మాధ్యామాలు కూడా మనల్ని బలి తీసుకుంటాయి. వాటి నుండి వచ్చిన తూటాలు శరీరాన్ని ఛిద్రం చేస్తే, వీటి నుండి వచ్చే పోస్టులు మనసును ధ్వంసం చేస్తాయి. వాడు మతాన్ని అడిగి మరీ కాల్చేస్తే, వీడు మానవత్వాన్ని మొలకెత్తకుండా కాల్చేయజూస్తున్నాడు. బయటకు వేర్వేరుగా కనిపించే ఈ ఉగ్రవాదులు నిజంగా వేరు కాదు. వారి లక్ష్యం మతోన్మాదాన్ని రెచ్చగొట్టడం, మత ఘర్షణలు పెట్టడం, ప్రజల ఐక్యతను చీల్చడం. ఏప్రిల్ 22న జమ్ము కాశ్మీర్ పెహల్గాం ఉగ్ర దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడాన్ని దేశం యావత్తు నిరసించింది, బాధితులను తమ కుటుంబ సభ్యులుగా భావించి విలపించింది. మతాలకు, ప్రాంతాలకు అతీతంగా దేశమంతటా ఒకే కంఠంతో ఉగ్రవాద చర్యలను ఖండించింది. గతంలో ఎన్నడూ లేనంతగా కాశ్మీర్ ప్రజలు కూడా ఈ అమానుష కాండను తీవ్రంగా వ్యతిరేకించారు. అందరికంటే ముందుగా అక్కడ బంద్ పాటించారు. ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలను అక్కున చేర్చుకున్నారు, మనో ధైర్యాన్ని ఇచ్చారు, తక్షణ సపర్యలు చేశారు. గాయపడిన వారిని కిలో మీటర్ల కొద్దీ మోసుకు వచ్చారు. చనిపోయినవారికి మార్చురీ వద్ద ఏర్పాట్లు చేసి శోక హృదయాలతో సాగనంపారు. బాధితులకు ఆశ్రయం ఇచ్చారు. కలిగిన దాంట్లోనే భోజనాలు పెట్టారు. ఉచితంగా ఆటో, ట్యాక్సీల్లో రైల్వేస్టేషన్, విమానాశ్రయాలకు చేర్చారు. ఇలాంటి కొన్ని సంఘటనలు సోషల్ మీడియా ద్వారా బయట ప్రపంచానికి తెలిశాయి. బయటకు రాని, రికార్డు కాని అనేక రూపాల్లో స్థానికులు మతం, కులం, ప్రాంతం బట్టి కాకుండా సాటి మనుషులుగా, తమ అతిథులుగా అనుకుని స్పందించారు. మానవత్వంతో, భారతీయులమనే భావనతో చేశారు. వారికి తెలుసు ఉగ్రవాదానికి భిన్నంగా ప్రవర్తించినా, విమర్శించినా జరిగే పరిణామాలు ఏమిటో వారికి అనుభవంలో చాలా తెలుసు, అయినా ఎందుకు స్పందించారు. మేము వారు వేరువేరు, మతం చాటున ఒకే తీరుగా చూడద్దొండి అంటూ పర్యాటకులను వేడుకున్నారు. మనమంతా భారతీయులం అని గొంతెత్తి చాటారు. ఆయుధాలు కలిగిన ఉన్మాదులతో తలపడితే ఏం జరుగుతుందో తెలిసి కూడా సయ్యద్ ఆదిల్ షా ను ఆత్మార్పణకు సిద్ధపడేలా చేసింది ఒకవైపు కాల్పులు జరుగుతుంటే గాయపడిన పిల్లవాడిని 11 కి.మీటర్లకు పైగా వీపున మోసుకుంటూ హుస్సేన్‌ను ఆ కొండల్లో నడిచేలా చేసింది నిజమైన మానవత్వం, అదే నిజమైన భారతీయత. కళ్ళ ముందు తమ వారిని కోల్పోయి దుఖ:ంలో వున్నవారికి ఈ దృశ్యాలు ఎక్కడో జీవితం పట్ల, దేశం పట్ల ప్రేమను, నమ్మకాన్ని నిలిపాయి. అందుకే ఇళ్ళకు తిరిగివచ్చిన బాధితుల్లో ఏ ఒక్కరూ కూడా స్థానిక ముస్లింలను ఒక్క మాట అనకపోగా వారిని అనేక విధాలుగా మెచ్చుకున్నారు.

ఇదే దేశంలోని సామాజిక మాధ్యమాల ముష్కరులకు కోపం తెప్పించింది. ఈ దాడులను ఆధారంగా చేసుకుని హిందూ, ముస్లిం మత ఘర్షణలు పెట్టాలనుకునే వారు విచక్షణ కోల్పోయేలా చేసింది. భర్తలను, తండ్రులను, అన్నలను కోల్పోయిన బాధితులంతా ఉగ్రవాదుల దుర్మార్గాలతో పాటు దేశీయ ముస్లింల మీద ఏదో రూపంలో విరుచుకుపడాలని భావించిన ఉన్మాదుల ఆగ్రహానికి కారణమైంది. హిమాన్షి ఏం మాట్లాడింది! "నా భర్త ఎక్కడున్నా ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని%ఔ%దేశం మొత్తం అతని కోసం ప్రార్థించాలని%ఔ%నేను కోరుకుంటున్నాను. ముస్లింలు లేదా కాశ్మీరీలను ప్రజలు వ్యతిరేకించాలని మేం కోరుకోవడంలేదు. మాకు శాంతి కావాలి, శాంతి మాత్రమే కావాలి. అయితే మాకు న్యాయం కావాలి". ఈ వాఖ్యలు చేసిన ఆమెలో ఎంతటి స్థిరచిత్తం వుందో, ఎంతటి విజ్ఞత వుందో మెదడు వున్న ప్రతి ఒక్కరిని ఆలోచింపచేసింది. తమ ఆయుష్షు కూడా పోసుకుని నూరేళ్ళు బతకమని ఎన్ని హృదయాలు దీవించాయో! ఈ ఆణిముత్యాలు కొందరికి రుచించలేదు. ద్వేషంతో ఊగిపోయే కషాయ నెటిజన్లు ఆమెపై విరుచకు పడ్డారు. హిమాన్షి జెఎన్‌యు లో చదివిందని, తన భర్త మరణాన్ని సామాజిక, రాజకీయ నిచ్చెన ఎక్కడానికి ఒక అవకాశంగా చేసుకొని ఇలాంటి శాంతి సందేశాలు ఇస్తుందని, కాశ్మీరు హనీమూన్ 'ఆమె ఏర్పాటు చేసిందని' ప్రభుత్వం ఇచ్చే పరిహారం, పెన్షన్ ఆమెకు ఇవ్వకూడదని, ఆమెకు ముస్లిం స్నేహితులు వున్నారని, 'ఆమె జాతి వ్యతిరేకి', 'వారి%ఔ%సానుభూతిపరురాలు' అంటూ తమ చేతికి, నోటికి అడ్డూ అదుపు లేకుండా పోస్టులు పెడుతున్నారు. ఈ దుర్మార్గంపై జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ స్పందించారు. ఇలాంటి పోస్టులు వెంటనే ఆపండి, మహిళకు తన అభిప్రాయాలు, ఆలోచనలు చెప్పే హక్కును కాలరాస్తారా? అంటూ ప్రశ్నించారు. ఏదైనా అంగీకారం లేదా భిన్నాభిప్రాయాన్ని ఎల్లపుడూ మర్యాదగా, రాజ్యాంగ హద్దులకు లోబడి స్పందించాలని చెప్పారు. కేరళకు చెందిన ఆరతి మీనన్ తన పిల్లలను వెంటబెట్టుకుని తండ్రితో కలిసి కాశ్మీరుకు వెళ్లింది. తన తండ్రిని కాల్చవద్దని ఉగ్రవాదులను ఎంతగా వేడుకున్నా కనికరించకుండా అతి సమీపం నుండి ఆయనను కాల్చేశారు. తీవ్ర విషాదంలో కూరుకుపోయిన ఆరతి మీనన్‌కు ఇద్దరు స్థానిక యువకులు అండగా నిలిచి ఆమె పిల్లలను చేరదీసి, ఆమె తండ్రి శవానికి పరీక్షలు పూర్తి చేయించి, ప్రయాణ ఏర్పాట్లు చేసి పంపారు. కేరళకు తిరిగివచ్చిన ఆరతి స్పందిస్తూ "ఈ ప్రయాణం నాకు ప్రియమైన తండ్రిని దూరం చేసింది. కానీ ఇద్దరు సోదరులను ఇచ్చింది. ఒకరు డ్రైవర్ ముసాఫిర్, మరొకరు సమీర్. వారు ప్రతి విషయంలో నాకు తోడుగా నిలిచారు. తెల్లవారుజామున మూడు గంటల వరకు నా దగ్గరే వుండి నన్ను ఒక సోదరిగా చూసుకున్నారు" అని చెప్పింది. మతం-ఉగ్రవాదం-మానవత్వం వేర్వేరు అని తన అనుభవం నుండి చెప్పడాన్ని భారత్ మాతా కీ జై అనే వారు సహించలేకపోయారు. "ఆమె లాంటి పిల్లలు పుట్టడం కంటే లేకుండా వుండటమే మంచిది", "ఆమె మాటలు అసహ్యకరం" అంటూ అత్యంత నీచంగా దుర్భాషలాడుతూ పోస్టులు పెట్టారు.



ఇలాంటి పోస్టులు పెడుతున్నవారి ఫేస్‌బుక్ ప్రొఫైల్ ఫోటోల్లో శ్రీరాముడు, ఆంజనేయస్వామి బొమ్మలు, కాషాయ జెండా, అఖండ భారత ఫోటోలు వుంటున్నాయి. ఇంత నీచంగా ట్రోల్ చేసే ధైర్యం వీరికి అక్కడి నుండే అందుతుంది. శీలం, జ్ఞానం, గర్భ సాంస్కారం, హిందూ సంస్కృతి, 'నారీ శక్తి వందన్ చట్టం', బేటీ బచావో' అంటూ చెప్పే మాటలకు వీరి చేతలకు నకశిఖ పర్యంతమంత తేడా వుంది. కాశ్మీర్ దారుణంపై దేశమంతా ఉగ్రవాదం, దానికి ఆధారంగా వున్న పొరుగు దేశంపై ఆగ్రహావేశాలతో వుంటే, ఉగ్ర బాధితులనే బాధించగల వారిని మనుషులు అనగలమా? బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన వారి విడుదల ఉత్సవాలు, ఉత్తరప్రదేశ్ ఉన్నావోలో దళిత మహిళపై హత్యాచారానికి పాల్పడిన నేరగాళ్ళ ఊరేగింపు, కాశ్మీర్ కథువాలో ఎనిమిదేళ్ళ బాలికను గుడిలో అత్యాచారం చేసి చంపేసిన నిందితులు తల ఎత్తుకుని దేశ పాలకుల పక్కన నిలచిన ఫోటోలు, మణిపూర్‌లో మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించిన వీడియోలు దేశమంతా ప్రచారం చేయగలిగే నీచ మనస్తత్వం ఎవరికి వుంటుంది? ఆధునిక సమాజంలో ఉన్నత చదువులు చదివి స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను చెప్పడానికి ప్రయత్నిస్తున్న అనేక మంది మహిళలు తీవ్రమైన సామాజిక మాధ్యమాల హింసకు గురవుతున్నారు. ప్రముఖ సామాజికవేత్తలు స్వాతి చతుర్వేది, అరుంధతీ రారు, గుజరాత్ ఫైల్స్ రచయిత రాణా ఆయూబ్, తులసీ చందు ఇలా ఒక్కరేమిటి అనేక మంది ఇలాంటి హింసను నిత్యం అనుభవిస్తున్నారు. హత్యాచారాలకు, హత్యలకు పాల్పడే ఉన్మాదులను వ్యతిరేకించినంత మాత్రాన ఈ సమస్య తీరదు. ఇలాంటి వారిని ఎందుకు శిక్షించడం లేదని దేశ పాలకులను ప్రశ్నించాలి. ఇలాంటి వారి వెనుక వున్న మతోన్మాద సంస్థలను నిలదీయాలి. బాధితుల పక్షాన నిలవాలి.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## ప్రతిభ వున్న తమ పిల్లలను తల్లిదండ్రులు మరింత ప్రోత్సహించాలి

**పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

ప్రతిభ వున్న పిల్లల పట్ల వారి తల్లిదండ్రులు ప్రోత్సహించి పిల్లల అభ్యున్నతికి కృషి చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించుకున్న ఎస్.ఐ కుమారుడిని వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం అభినందించారు. హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ ఎస్.ఐగా పనిచేస్తున్న దామెరుప్పుల దేవేందర్ తనయుడు మాస్టర్ దామెరుప్పుల అక్షిత్ రవీంద్ర ఠాగూర్ వ్రాసిన వేర్ ది మైండ్ ఈజ్ విత్ ఆవుట్ ఫీయర్ రచనను ఏడు భాషల్కెన తెలుగు, కన్నడ, హిందీ, బెంగాలి, మరాఠితో పాటు ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో మూడు నిమిషాల పది గడియల్లో కంఠస్థంతో ఆనర్గళంగా చెప్పి ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సాధించాడు. ఈ సంస్థవారు ఇటీవల మాస్టర్ అక్షిత్ పేరును ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ నమోదు చేసినట్లుగా జారీ చేసిన ధృవీకరణ పత్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మాస్టర్ అక్షిత్‌కు అందజేసారు. ఈ సందర్భంగా అక్షిత్ సాధించిన ఘనతను పోలీస్ కమిషనర్ ప్రత్యక్షంగా తిలకించి మాస్టర్ అక్షిత్‌తో పాటు తల్లిదండ్రులు దేవేందర్, స్వప్న, మెంటర్ కోమనేని రఘును పోలీస్ కమిషనర్ అభినందించాడు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విధినిర్వహణ భాగంగా పోలీసులు బీజీగా వున్న తమ పిల్లల అభ్యున్నతి కొసం కొద్ది సమయాన్ని కేటాయిస్తూ తమ పిల్లలను ఉన్నత స్థానాల్లో నిలుపుతున్న పోలీస్ అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## రాజులకొత్తపల్లి గ్రామంలో మళ్ళీ రిసర్వే చేయాలి

**వరిపల్లి అనిల్ కుమార్**

**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**



రాజులకొత్తపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వేలో అనేక అవకతవకలు చోటు చేసుకున్నాయని సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ వరిపల్లి అనిల్ కుమార్ తెలిపారు. ఈ పథకం ద్వారా నిజమైన పేదలకు ఇళ్లు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరక పోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అనర్హులకి లబ్ధి కలగడమే కాకుండా, ఫైనల్ లిస్ట్‌ను గోప్యంగా ఉంచుతున్నారని ఆరోపించారు. దీనివల్ల అర్హత ఉన్న నిరుపేద కుటుంబాలు ఈ పథకానికి దూరం అయిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై వరిపల్లి అనిల్ కుమార్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, ఎండి విపి గౌతమ్ ఐఏఎస్ ని కలిసి ఫిర్యాదు చేశారు. మా గ్రామంలో తిరిగి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా రిసర్వే చేయాలని అనిల్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## ట్రాఫిక్ కానిస్టేబుల్ రమణను అభినందించిన ఇన్స్పెక్టర్ రామకృష్ణ

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న వి. రమణ విధుల్లో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ నందు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక బండి బుధవారం 12.00 గంటలకు %ూ్రా%29-క్యూ-9475 హీరో హెూండా ఫ్యాషన్ ప్రో బండి అనుమానస్పదంగా కనిపించడంతో అడ్రస్ తెలుసుకొని ఫోన్ చేయగా, తాను పగడాల గణేష్ అని, రంగారెడ్డి జిల్లా కొత్తగూడ గ్రామంలో తన ఇంటి ముందు వెహికల్ పెట్టుకోగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తి తన బైక్ దొంగిలించడని చెప్పగా, అట్టి వ్యక్తికి మాకు బండి దొరికింది వరంగల్ ట్రాఫిక్ పిఎస్ లో బండి ఉంది అని రమణ వారికి చెప్పినాడు. వరంగల్ ట్రాఫిక్ సిబ్బంది సదరు బండి ఓనర్ కు బండి అప్పగిస్తూ, బండి దొరకడంలో చురుకైన పాత్ర వహించిన ట్రాఫిక్ కానిస్టేబుల్ రమణని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ అభినందించారు.




# కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ సభను జయప్రదం చేయండి

**కరపత్రాలు విడుదల చేసిన ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

2025 మే 12న వరంగల్ జిల్లా మచ్చాపూర్ లోని కామ్రేడ్ ఓంకార్ 125 అడుగుల భారీ స్మారక స్తూపం పునః ప్రారంభిస్తూ కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ప్రారంభ సభలను విజయవంతం చేయాలని ఎం సిపిఐ (యు) పార్టీ రాష్ట్రం కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, పీడత ప్రజల ప్రియతమ నేత, అసెంబ్లీ టైగర్, మృత్యుంజయుడు, ఏం సిపిఐయు వ్యవస్థాపకులు, కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ ప్రజల మన్ననలు పొంది గెలిచారని ప్రజా సెవకే తన జీవితాన్ని అంకితం చేశారని అలుపెరుగని విరామమెరుగని, విరోచిత పోరాటాలు చేశారని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటన్ని ముందు వరుసలో ఉండి నడిపించిన మహోన్నతమైన మంచి కమ్యూనిస్టు అని నిస్వార్థం ఎరుగని లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిన పేదల పెన్ని దని తన నియోజకవర్గ ప్రజల సమస్యలే కాకుండా యావత్తు రాష్ట్ర ప్రజల సమస్యలను అసెంబ్లీలో ధారలంగా వినిపించిన గొప్ప వ్యక్త రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి జరపాలని, ఆదివాసి గిరిజనులకు స్వయం పాలన కల్పించాలని, వారి హక్కుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి అమలు చేయాలని, రాష్ట్రంలోని అసెంబ్లీలో మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ గా పేరుగాంచారని, రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో బూటకపు ఎన్కౌంటర్లను వ్యతిరేకిస్తూ నక్సలిజం ప్రభుత్వ వైఖరి అనే అంశంపై శాసనసభలో రెండున్నర గంటలు ఏకధాటిగా ప్రసంగించి శాంతి పద్ధతుల విషయంలో ప్రభుత్వము భార్గవ కమిషన్ తనదైన శైలిలో ఒక ప్రత్యేకతను సంపాదించుకున్నారని, ఎన్నోసార్లు రాజకీయ ప్రత్యర్థులు గుండాలు తనను హత్య గావించడానికి అనేక ప్రయత్నాలు చేసిన అప్పటికి మరణ అంచుల దాకా వెళ్ళినా గాని ప్రజల ఆశీర్వాదాలతో మరణాన్ని సైతం గెలిచి మృత్యుంజయుడుగా పేరుగాంచారని 1984లో ఎం సి పి ని స్థాపించి అంచలంచలుగా ఎదుగుతూ దేశవ్యాప్తంగా పార్టీని వ్యాప్తింపచేసి 2006లో ఏం సిపిఐయుగా ఏర్పరిచారని మార్క్స్ జంతోపాటు, అంబేద్కర్ ఆలోచన విధానం అవసరమని 1986 లోనే వర్గాల వ్యవస్థలో భాగమే కుల వ్యవస్థని చాటి చెప్పారని భారతీయ సామాజిక తత్వాన్ని చాటి చెప్పారని 1999 లో నాలుగు రాజకీయ పార్టీలను 14 కుల సంఘాలను ఏకం చేసి మహాజన ఫ్రంట్ ఏర్పాటు చేశారని, కావాలని వామపక్ష పార్టీలు ఐక్యం కావాలని తపించి ఆయన నివసించే ఎమ్మెల్యే క్వార్టర్స్ వేదిక చేసుకుని 9 కమ్యూనిస్టు పార్టీలతో నిర్మాణానికి 2000 సంవత్సరం నాటి విద్యుత్ ఉద్యమ నిర్మాణానికి నాంది పలికారని, సాధించారని, చెబుతూ పోతే ఆయన గురించి చెబుతూ పోతే అయినా చరిత్ర అనిర్వచనియ మైనదని, అజరామరమైనదని, తరాలైన మర్చి పోనిదని, అందరికీ ఆదర్శనీయమైనదని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చీపురు ఓదయ్య జిల్లా కమిటీ సభ్యులు మొగిలి శ్రీనివాసరావు , అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు అన్నబోయిన ప్రేమలత, పార్టీ సభ్యులు పోకల సుధీర్, విజయ్, అనిత, దేవి, బుల్లి యూసుఫ్, అరుణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## అఖిలభారత యువజన సమాఖ్య 17వ జాతీయ మహాసభలు 2025 మే 15 - 18 తిరుపతిలో జరిగే మహాసభలను విజయవంతం చేయండి

**హలో యువత - చలో తిరుపతి**
**డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**




సిపిఐ ఆఫీస్ శివ నగర్ ఎదురుగా ఎఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు పోస్టర్లను ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో చరిత్రక, ఆధ్యాత్మిక, లౌకిక కేంద్రంగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుపతిలో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు జరుగుచున్నాయి, ఈ మహాసభలకు దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల నుండి 1000 మందికి పైగా యువజన ప్రతినిధులు హాజరవుతున్నారు. బిజెపి ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలు, రాజకీయాలు నియంతృత్వ కార్పొరేట్ విధానాలు, విద్యా వైద్యం ఉపాధి హక్కుల కోసం, సామాజిక, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక విలువలు తదితర అంశాలు, కార్పొరేట్ కబంధహస్తాల్లో నలుగుతున్న చట్టసభలు, రాజకీయాలు, మీడియా విలువలు, రక్షణ కోసం చర్చించి భవిష్యత్ కార్యాచరణ చేపట్టనున్నారు, మే 15 తేదీన మహాసభ ప్రారంభ రోజు వేలాది మంది యువతి, యువకులచే భారీ ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుంది. ఈ మహాసభ విజయవంతనికి యువతరం శివమతితే - నవతరం గళం ఎత్తితే, లోకం మారిపోదా? - చీకటే మాసిపోదా?? దేశం కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన సర్దార్ భగత్ సింగ్, రాజగురు, సుగుదేవ్, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు, కన్నెగంటి హనుమంతు లాంటి అమరవీరుల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని 1934లో ఏర్పాటైన రాష్ట్ర యువజన సమాఖ్య స్వతంత్ర అనంతరం 1959 మే 3వ తేదీన అఖిల భారత యువజన సమైక్యగా ఏఐవైఎఫ్ ఆవిర్భవించింది. దేశానికి భవిత, వెన్నుముకగా ఈ దేశానికి జవాసత్వాలు ఇచ్చే యువత కోసం దేశానికి ఉజ్వల భవిష్యత్తు కోసం గత 66 ఏళ్లుగా అవిశ్రాంతంగా పోరాటం చేస్తున్న ఏఐవైఎఫ్ యువతకు ఓటు హక్కు కావాలని 18 ఏళ్లకే ఓటు కల్పించాలని ఓటు హక్కు సాధించిన ఘనత ఏఐవైఎఫ్ ఉద్యమానికి దక్కిందన్నారు, అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి మస్కా సుధీర్, హసీనా, విజయ్, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయాలి





**ఎంపిక ప్రక్రియలో నిబంధనల మేరకు అత్యంత పారదర్శకను పాటించాలి**
**రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ విపి. గౌతమ్**
**కుడా కార్యాలయంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద లతో కలసి అధికారులతో సమీక్ష**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం హనుమకొండ కుడా కార్యాలయంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు పథకం లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియ పై వెరిఫికేషన్ అధికారులతో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ విపి గౌతమ్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని గ్రామాల, గ్రేటర్ వరంగల్ నగరంలోని వార్డుల వారీగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పాటిస్తున్న వేరిఫికేషన్ ప్రక్రియ, అర్హులు, అనర్హుల జాబితాను ఎలా గుర్తిస్తున్నారు, ఇండ్ల నిర్మాణం ఎలా జరుగుతుంది, ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయి, తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి. పి.గౌతమ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఉన్న డేటా తో వెరిఫికేషన్ క్షేత్ర స్థాయిలో సరిచూసుకున్న తరువాతనే నియోజక వర్గ నోడల్ అధికారి ద్వారా జాబితాను కలెక్టర్ లాగిన్ కు పంపాలన్నారు. పైలట్ గ్రామాలలో ఇప్పటి వరకు ఇండ్లు ప్రారంభం కాని వారి స్థానంలో ఇతర గ్రామానికి చెందిన వారిని ఎంపిక చేస్తామన్నారు. వర్ధన్నపేట పరిధిలో పలు ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేస్తున్నట్లు వెరిఫికేషన్ అధికారి చెప్పడంతో హౌసింగ్ ఎండీ గౌతమ్ అభినందనలు తెలిపారు. లబ్ధిదారు వేగంగా ఇల్లు నిర్మాణంలో స్లాబ్ పూర్తి చేసుకోవడం నిజంగా అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలను ప్రాతిపాదికగా తీసుకోవాలని వెరిఫికేషన్ అధికారులకు సూచించారు. లబ్దిదారుడు సరసమైన ధరలో దశలవారీగా ఇండ్ల నిర్మాణం చేసుకునేలా ప్రతి దశలో అధికారులు తప్పనిసరిగా పర్యవేక్షించాలని అన్నారు. ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన నియమించబడిన ఏఈలను ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించాలని, ఆ తదుపరి త్వరలో నగరంలో చేపట్టే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పర్యవేక్షణకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వార్డులలో అనర్హుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లయితే ఇందిరమ్మ కమిటీ దృష్టికి తీసుకెళ్లి, ఆ తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని పలు వార్డుల్లో జాబితా వెరిఫికేషన్ ఎలా జరుగుతుందనే వివరాలను వార్డు అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్న దృష్ట్యా లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ సామగ్రి ఖర్చులు భారం కాకుండా ఉండేందుకు మాట్లాడనున్నట్లు తెలిపారు. కార్మిక శాఖ అధికారులు, మండలాల తాపీ మేస్త్రి సంఘాలతో త్వరలో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల జాబితా వెరిఫికేషన్ లో అర్హులు, అనర్హుల జాబితాను సరిచూసుకోవాలన్నారు.వరంగల్ జిల్లాతో పాటు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని పలు వార్డుల్లో జాబితా వెరిఫికేషన్ ఎలా జరుగుతుందనే వివరాలను వార్డు అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు గ్రేటర్ వరంగల్ పరిధిలోని సోమిడి, వడ్డేపల్లి, దేశాయిపేట ప్రాంతాల్లో వేరిఫికేషన్ అధికారులు నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఎండి విపి గౌతమ్ బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే తో కలసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి పారదర్శక నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఇందిరమ్మ ఇండ్ల చీఫ్ ఇంజనీర్ చైతన్య కుమార్, జిల్లా నోడల్ అధికారులు రామిరెడ్డి, రవీందర్ నాయక్, నియోజకవర్గ నోడల్ అధికారులు, వెరిఫికేషన్ అధికారులు తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేయూ స్పోర్ట్స్ బోర్డ్ అక్రమాలపై రీసెర్చ్ స్కాలర్స్ రిజిస్ట్రార్, వీసీలకు వినతిపత్రం అందజేత

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డులో జరుగుతున్న అక్రమాలపై రీసెర్చ్ స్కాలర్స్ రిజిస్ట్రార్, వీసీలకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో ఏ కళాశాలలో విధులు నిర్వహించినటువంటి వ్యక్తిని తమకు అనుగుణంగా ఉన్నాడనే ఉద్దేశంతో స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ వై వెంకయ్య కాంట్రాక్టు సీనియర్ అసిస్టెంట్ రవికుమార్ స్పోర్ట్స్ బోర్డ్ పీడీలకు సంబంధం లేకుండా ఒక వ్యక్తిని 8 నుండి 10 టీమ్ లకి కోచ్ కం మేనేజర్ గా పంపిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ క్రీడాకారులకు అన్యాయం చేస్తూన్నారు, క్రీడాకారులకు వచ్చేటువంటి మొత్తం అలవెన్సిస్ నీ ఒక వైట్ పేపర్ మీద సంతకాలను తీసుకొని క్రీడాకారులకు ఇవ్వకుండా తన సొంత అకౌంట్లో డిపాజిట్ చేసుకుంటున్న సీనియర్ అసిస్టెంట్ రవికుమార్. ఇట్టి వ్యక్తి తనకు అనుకూలంగా వున అటు వంటి అంబాల రాజేష్ పేరు మీద చెక్కులు ఇష్యూ చేస్తున్నారు కానీ ఆ వ్యక్తి టీంతో పాటు పోకుండా వేరే వ్యక్తులను పంపిస్తున్నారు దీని వల్ల విద్యార్థులకు, కోచ్ లకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. అతి త్వరలో స్పోర్ట్స్ బోర్డ్ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించి అర్హులైన పీడీలను ఎన్నుకోవాల్సిందిగా కోరుచున్నారు. నిబంధనకు విరుద్ధంగా స్పోర్ట్స్ బోర్డు జనరల్ బాడీ మీటింగ్ లో లేనటువంటి గేమ్స్ కొత్తవి పెట్టి ఇష్టానుసారంగా స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ, సీనియర్ అసిస్టెంట్ అతని కింద అనుచరుడైనటువంటి అంబాల రాజేష్, పీడీలకు ఎలాంటి సమాచారం అందియకుండా ఇష్టానుసారంగా టీములను తీసుకెళ్తున్నారు. అతి త్వరలో ఈ విషయంపై కమిటీ వేసి వీరి అక్రమాలు బయటికి తీయాలి. పూర్వ విద్యార్థి అయినటువంటి అంబాల రాజేష్ , ప్రస్తుతం బీపీడీ మొదటి సంవత్సరం చదువుతున్నటువంటి విద్యార్థుల వద్ద వారికి డ్రెస్ కోడ్ ఇప్పిస్తానని చెప్పి ఒక్కొక్కరి దగ్గర 5500 చొప్పున అడ్వాన్స్ గా రూ 2,62,750లు తీసుకొని గత ఐదు నెలలుగా డ్రెస్సులు ఇవ్వకపోగా ప్రాక్టికల్ ఎగ్జామ్స్ డ్రెస్ కావాలని ఒత్తిడి చేయగా పిల్లలని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. 2022 నుండి2025 అకాడమిక్ ఇయర్ కాకతీయ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ బోర్డ్ టీమ్స్ లిస్ట్, పిడిల పేర్లు, వాళ్ళకి ఇచ్చిన చెక్స్, సెటిల్మెంట్ బిల్స్ పైన కమిటీ నిర్వహించి క్రీడాకారులకు న్యాయం చేయగలరు. స్పోర్ట్స్ బోర్డులో పని చేస్తున్నటువంటి సీనియర్ అసిస్టెంట్ అయినటువంటి రవికుమార్ యొక్క 2018 నుంచి 2025 వరకు బ్యాంక్ స్టేట్మెంట్స్ పరిశీలించి క్రీడాకారులకు న్యాయం చేయగలరు. అంబాల రాజేష్ కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ సార్ నా వాడు అంటూ బయట ప్రచారం చేసుకుంటూ స్పోర్ట్ బోర్డు నాది అంటూ నియమిత ఉద్యోగిగా వ్యవహరిస్తున్నాడు. అతి త్వరలో సపోర్ట్స్ బోర్డుబడ్జెట్ మీటింగ్ నిర్వహించి సపోర్ట్స్ బోర్డును కాపాడాలని వినతి పత్రం అందజేశారు





# ఎనిమిదవ రోజుకు చేరుకున్న శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు





**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు బుధవారంతో ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి ఉదయం గం. 04-00లకు నిత్యాహ్నికం పూర్తిచేసి చతుస్థానార్చన జరిపిన తర్వాత అమ్మవారికి డోలోత్సవం నిర్వహించారు. ఉదయం భద్రపీఠ సేవ, సాయంకాలం అశ్వవాహన సేవపై అమ్మవారిని ఊరేగించారు. బ్రహ్మోత్సవాలలో బుధవారం ఉభయదాతలుగా ఉమ్మడి వరంగల్ జిల్లా పెరిక కుల (పురగిరి క్షత్రియ) సంఘం వారు వ్యవహరించారు. పెరిక కుల సంఘం వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా ఎం.ఎల్.ఏ నాయిని రాజేందర్ రెడ్డి, ఎం.ఎల్.సి బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, అతిథులుగా నాయిని అమరేందర్ రెడ్డి, నాయిని లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనేకమంది పెరిక కుల ప్రముఖులు అమ్మవారికి పట్టువస్త్రాలు, పూలు, పండ్లు, పూజాద్రవ్యములు శిరస్సు మీద ధరించి మేళతాళాలతో వేదస్వస్తితో గుడిలోనికి ప్రవేశించి అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారికి శోడషోపచారపూజ జరిపి అమ్మవారి అనుజ్ఞతో స్నపనమండపంలోకి ప్రవేశించి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. తదుపరి నారీమణులచే అమ్మవారికి కుంకుమార్చన జరుపబడిన తర్వాత హెరీమం పూర్తిచేసి డోలోత్సవం వైభవంగా జరిపారు. ఆ తర్వాత అమ్మవారికి భద్రపీఠసేవ ఆలయానికి విచ్చేసిన భక్తకోటి అమితమైన ఉత్సాహంగా నిర్వహించారు. సాయంకాలం అశ్వవాహన సేవ కూడా వైభవంగా నిర్వహించబడినది. బుధవారం కార్యక్రమాలకు ఉభయదాతలైన కమ్మసేవా సంఘం, వరంగల్ వారు పూజాదికములు నిర్వహింపజేయడమే గాక దాదాపు 2000 మందికి మహాన్నదానం కూడా నిర్వహించారు. ప్రత్యేకంగా వంటవారిని పిలిపించి భోజనములు తయారు చేయించి ఆలయానికి విచ్చేసిన భక్తులకు జరిపిన అన్నదానం పెళ్ళిభోజనంలా ఉందని భక్తులు ప్రశంసించారు. బుధవారం కార్యక్రమంలో పాల్గొన్న పెరికకుల సంఘం ప్రముఖులలో రాష్ట్ర వికలాంగుల సంక్షేమ కార్పోరేషన్ చైర్మన్ ముత్తినేని వీరన్న, మాజీ ఎం.ఎల్.ఏ బండి పుల్లయ్య, భద్రకాళీ బ్రహ్మోత్సవ కమిటీ పెరిక కుల సంఘం కన్వీనర్ ప్రొఫెసర్ వద్దె రవీందర్, గౌరవ అధ్యక్షులు దిడ్డి నరేందర్, రాష్ట్ర నాయకులు చింతం లక్ష్మినారాయణ, డా. సంగని మల్లేశ్వర్, ఆక రాధాకృష్ణ, తిప్పని సిద్ధులు, అంకటి ఉమామహేశ్వర్ రావు, ముత్తయ్య, డా. రాజేష్, అల్లం రాజేష్, దేర శంకర్, రాజేష్, శ్రీనివాస్, అప్పని సతీష్, డా.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూ.సి.ఎస్.సి వారు నిర్వహించిన సివల్స్ పరీక్షలో ఆల్వర్ ఇండియాలో 11వ ర్యాంక్ సాధించిన ఇట్టబోయిన సాయిశివాని ఈ సందర్భంగా ఆమెను, ఇంటర్ స్టేట్ ఫస్ట్ రాంక్ సాధించిన ముద్దసాని సాయితేజ తదితరులను సన్మానించారు. బుధవారం రోజున ఉదయం అమ్మవారికి ఎం.ఎల్.సి బస్వరాజు సారయ్య కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్న తదుపరి దేవాలయ ప్రాంగణంలోని స్నపన మండపంలో గల అమ్మవారి ఉత్సవమూర్తికి బంగారంతో చేయించి వడ్డానం బహుకరణ చేశారు. తర్వాత సారయ్య దంపతులకు అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి ఈఓ అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. అనంతరం దేవాలయానికి బి.ఎస్. జగ్జీవన్ కుమార్, తెలంగాణా ఉపలోకాయుక్తా ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ప్రముఖులకు దేవాలయ ఈఓ శేషభారతి, అర్చకులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. పూజానతరం స్నపన మండపంలో ఉపలోకాయుక్తా జగ్జీవన్ కుమార్ దంపతులకు అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

# 50 వేలు లంచం తీసుకుంటు ఏసీబీకి చిక్కిన టీజీఎస్పీడీసీఎల్ ఏఈ

**హైద్రాబాద్ జై బీమ్ న్యూస్**

63 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ కోసం పని పూర్తి ఆర్డర్ జారీ చేయడానికి మరియు ఫిర్యాదుదారుడి ప్లాట్‌లో మీటర్లు (9) అమర్చడానికి అధికారిక అనుకూలంగా చూపించినందుకు ఫిర్యాదుదారుడి నుండి రూ.50,000/- లంచం డిమాండ్ చేసి రూ.10,000/- తీసుకున్నందుకు ఏ. జ్ఞానేశ్వర్, హైదరాబాద్‌లోని ప్రగతినగర్‌లో తెలంగాణ ఏసీబీ అధికారుల చేతికి చిక్కారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగిన సందర్భంలో, చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి ప్రజలు అవినీతి నిరోధక బ్యూరో తెలంగాణ టోల్ ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలని అభ్యర్థించారు. ప్రజలు వాట్సాప్ (9440446106), ఫేసుబుక్ (తెలంగాణ ఏసీబీ), వెబ్‌సైట్ (%ఝఎ్‌.వశ్రీఖఅస్త్రుఋఝ.స్త్రశీజ.ఱఅ%) ద్వారా కూడా సంప్రదించవచ్చు. ఫిర్యాదుదారు/బాధితుడి వివరాలను గోప్యంగా ఉంచుతాము.





## విత్తన, ఎరువులు, పురుగు మందుల విక్రయాలకు వరంగల్ కు ఉన్న మంచి పేరును డీలర్లు కొనసాగించాలి

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా కలెక్టరేట్ లో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి సీడ్, ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ డీలర్స్, వివిధ కంపెనీల ప్రతినిధులతో సమావేశం హనుమకొండ: నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు నివారణ మందుల అమ్మకాలలో వరంగల్ జిల్లాకు మంచి పేరు ఉందని, ఇదే విధానంలో విత్తన, ఎరువులు, పెస్టిసైడ్స్ డీలర్లు ముందుకు సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి సీడ్, ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్ డీలర్స్, వివిధ కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నాణ్యమైన విత్తనాలు, ఎరువుల విక్రయాలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించి నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించినట్లయితే చట్ట ప్రకారం డీలర్లపై తీసుకునే కఠిన చర్యలు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విత్తన, ఎరువుల డీలర్లు దుకాణదారులకు వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ సీడ్స్, ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ విక్రయాలకు సంబంధించి వరంగల్ కు ఒక నమ్మకం ఉందని ఆ నమ్మకాన్ని కొనసాగించాలని అన్నారు. చుట్టుపక్కల జిల్లాల నుంచి రైతులు ఇక్కడికి వచ్చి తీసుకెళ్తుంటారని అన్నారు. రైతులు కొనుగోలు చేసిన దానికి బిల్లులు తప్పనిసరిగా డీలర్లు ఇవ్వాలన్నారు. డీలర్లు తమ దుకాణాల ద్వారా చేపట్టే విత్తన, ఎరువులు, పురుగు మందుల క్రయవిక్రయాలకు సంబంధించి రికార్డుల నిర్వహణ ఎప్పటికప్పుడు చేయాలన్నారు. అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు సంబంధిత రికార్డు లను చూపించాల్సి ఉంటుందన్నారు. నకిలీ విత్తన, ఎరువులు, పురుగు మందుల గురించి ఏదైనా సమాచారం వస్తే వెంటనే టాస్కోర్స్ కమిటీ అధికారులకు అందించాలన్నారు. ఒక్క రైతు కూడా నష్టం రావొద్దన్నారు. సీజన్ లో ఎక్కడ కూడా విత్తన ఎరువులు పురుగు మందులకు కొరత, ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని డీలర్లకు తెలియజేశారు. పలువురు డీలర్లకు ఇ-పాస్ మిషన్ల ను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, ఏసీపీలు దేవేందర్ రెడ్డి, సతీష్ బాబు, ఇతర అధికారులు, సీడ్, పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్స్ డీలర్లు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న 17 మందిపై కేసు నమోదు

**ప్రజలకు ఇబ్బనది కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవు**
**ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి**





**వరంగల్ జిల్లా జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్, ఇందిరానగర్ ఏరియాలలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిపై సుబేదారి పోలీసుల మెరుపు దాడి 17 మంది పై కేసు నమోదు చేసిన సుబేదారి ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణ రెడ్డి. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హేచ్చరించారు.

# కోల్ కతాకు సవాల్



ప్లేఆఫ్ అవకాశాలను సజీవంగా ఉంచుకోవాలంటే చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగే మ్యాచ్‌లో తప్పక గెలవాల్సిన పరిస్థితి డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు నెలకొంది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ మ్యాచ్ జరుగనుంది. ఇందులో గెలిస్తేనే కోల్‌కతా నాకౌట్ అవకాశాలు మెరుగు పడుతాయి. చెన్నై ఇప్పటికే ప్లేఆఫ్ రేసుకు దూరమైంది. ఈ మ్యాచ్‌లో గెలిచినా ఓడినా జట్టుకు పెద్దగా ప్రయోజం ఉండదు. కానీ నైట్‌రైడర్స్‌కు మాత్రం ఈ పోరు చావోరేవో లాంటిదని చెప్పక తప్పదు. ఇప్పటి వరకు 11 మ్యాచ్‌లు ఆడిన కోల్‌కతా ఐదు మ్యాచుల్లో మాత్రమే విజయం సాధించింది. ఒక మ్యాచ్ వర్షం వల్ల రద్దయ్యింది. ప్రస్తుతం కోల్‌కతా 11 పాయింట్లతో ఆరో స్థానంలో కొనసాగుతోంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తేనే కోల్‌కతా ముందుకు వెళ్లే అవకాశాలు మెరుగు పడుతాయి.బ్యాటిం గ్, బౌలింగ్ విభాగాల్లో జట్టు సమతూకంగానే ఉంది. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించలేక పోతోంది. కీలక ఆటగాళ్ల వైఫల్యం జట్టుకు ప్రధాన సమస్యగా మారింది. వెంకటేశ్ అయ్యర్, సునీల్ నరైన్, కెప్టెన్ అజింక్య రహానె, రింకూ సింగ్, మోయిన్ అలీ, రఘువంశీ, రసెల్ వంటి స్టార్ ఆటగాళ్లు జట్టులో ఉన్నా ఫలితం లేకుండా పోతోంది. నరైన్ ఒక మ్యాచ్‌లో రాణిస్తే మరో పోటీలో తేలిపోతున్నాడు. వెంకటేశ్ అయ్యర్ తన స్థాయికి తగ్గ బ్యాటింగ్‌ను కనబరచలేక పోతున్నాడు. రహానె కూడా అంతంత మాత్రంగానే రాణిస్తున్నాడు. రింకూ సింగ్‌ది కూడా ఇలాంటి పరిస్థితే. రసెల్ కూడా నిరాశ పరుస్తున్నాడు. ఒక్క రఘువంశీ మాత్రమే కాస్త మెరుగ్గా ఆడుతున్నాడు. ఇక చెన్నై కూడా అంతంత మాత్రంగానే రాణించింది. వరుస ఓటములతో పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి చెన్నై పేలవమైన ఆటతో నిరాశ పరిచింది. 11 మ్యాచుల్లో కేవలం రెండింటిలో మాత్రమే విజయం సాధించింది. 9 మ్యాచుల్లో ఓడింది. దీంతో నాకౌట్ రేసు నుంచి నిష్క్రమించక తప్పలేదు.



## క్యాచ్‌లు చేజార్చుకున్న గుజరాత్..

వాంఖడే స్టేడియం వేదికగా.. ముంబై ఇండియన్స్ జట్టుతో జరుగుతున్న మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ ఫీల్డింగ్‌లో అశ్రద్ధ కొట్టొచ్చినట్టుగా కనిపించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న గుజరాత్ టైటాన్స్‌కి శు భారంభం లభించింది. తొలి ఓవర్‌లోనే రికెల్‌టన్ ఔట్ కాగా విల్‌జాక్స్ క్రీజ్‌లోకి వచ్చాడు. వచ్చిన రెండో బంతికే అతను క్యాచ్ ఇవ్వగా.. సాయి సుదర్శన్ దాన్ని డ్రాప్ చేశాడు. ఆ తర్వాత నాలుగో ఓవర్‌లోనే రోహిత్ శర్మ ఔట్ అయ్యాడు. అయితే క్రీజ్‌లోకి వచ్చిన సూర్యకుమార్ యాదవ్ పది పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ప్రశిద్ధ్ బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చాడు. ఈ క్యాచ్‌ని సాయి కిశోర్ వదిలేశాడు. మరోసారి ఆరో ఓవర్‌లో అర్షద్ బౌలింగ్‌లో విల్‌జాక్స్ క్యాచ్ ఇవ్వగా.. సిరాజ్ ఆ బంతిని చేజార్చుకున్నాడు. ఫలితంగా 29 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేశాడు. ఆ తర్వాత రషీద్ ఖాన్ వేసిన 12వ ఓవర్ నాలుగో బంతికి జాక్స్(53) సాయి సుదర్శన్‌కి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దీంతో ప్రస్తుతం 13 ఓవర్లు ముగిసేసరికి ముంబై 5 వికెట్ల నష్టానికి 111 పరుగులు చేసింది. క్రీజ్‌లో తిలక్ వర్మ(6), నమన్ ధీర్(1) ఉన్నారు.

## తేలిపోయిన సన్ రైజర్స్



ఐపిఎల్ సీజన్ 2025లో కిందటి రన్నరప్ సన్‌రైజర్స్ హైదరాబాద్ లీగ్ దశలోనే ఇంటిదారి పట్టింది. భారీ ఆశలతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ చెత్త ఆటతో నాకౌట్‌కు చేరకుండానే నిష్క్రమించింది. ఇప్పటి వరకు 11 మ్యాచ్‌లు ఆడిన హైదరాబాద్ మూడు విజయాలు మాత్రమే సాధించింది. ఒక మ్యాచ్ వర్షం వల్ల రద్దయ్యింది. దీంతో ఏడు పాయింట్లు మాత్రమే సాధించిన హైదరాబాద్ ప్లేఆఫ్‌కు దూరమైంది. ఢిల్లీ క్యా పిటల్స్‌తో ఉప్పల్ వేదికగా జరిగిన కీలక మ్యాచ్ వ ర్షం వల్ల మధ్యలోనే ఆగిపోయింది. ఈ మ్యాచ్ ర ద్దు కావడంతో హైదరాబాద్ ప్లేఆఫ్ ఆశలకు తెరపడింది. 2024లో అసాధారణ ఆటతో ఫైనల్ వరకు దూసుకొచ్చిన సన్‌రైజర్స్ ఈసారి మాత్రం అత్యంత పేలవమైన ప్రదర్శనతో తేలిపోయింది. బ్యాటింగ్, బౌలింగ్ వైఫల్యం జట్టుకు శాపంగా మారింది. వి ధ్వంసక బ్యాటర్లుగా పేరున్న అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, క్లాసెన్, ట్రావిస్ హెడ్, అభిషేక్ రెడ్డి తదితరులు తమ స్థాయికి తగ్గ బ్యాటింగ్‌ను కనబరచడం లో విఫలమయ్యారు. ముఖ్యంగా అభిషేక్, ఇషాన్, హెడ్‌లు ఒకటి రెండు మ్యాచుల్లో తప్పిస్తే పెద్దగా ప్రభావం చూపలేక పోయారు. పంజాబ్‌పై అభిషే క్, రాజస్థాన్‌పై ఇషాన్‌లు కళ్లు చెదిరే శతకాలు త ప్పించి సన్‌రైజర్స్ టీమ్ నుంచి పెద్దగా బ్యాటింగ్ వి న్యాసాలు కనిపించలేదు. విధ్వంసక బ్యాటింగ్‌కు మరో పేరుగా చెప్పుకునే అభిషేక్, హె డ్‌లు ఈసారి పూర్తిగా నిరాశ పరిచారు. వీరిపై జ ట్టు భారీ ఆశలు పెట్టుకున్నా పెద్దగా ఫలితం లేకుం డా పోయింది. కిందటి సీజన్‌లో చిరస్మరణీయ బ్యాటింగ్‌తో ఐపిఎల్‌లో ఎన్నో రికార్డులను తిరగ రాసిన ఈ జోడీని 2025లో మాత్రం పూర్తిగా చేతులెత్తేసింది. ఇప్పటి వరకు 11 మ్యాచ్‌లు జరగగా ఒ క్క పంజాబ్ మ్యాచ్‌లో మాత్రమే ఈ జోడీ మెరుగైప ఆరంభాన్ని అందించింది. మిగతా మ్యాచుల్లో పూ ర్తిగా విఫలమైంది. వీరి వైఫల్యం జట్టుపై బాగానే ప్రభావం చూపించింది. ఇక భారీ ఆశలు పెట్టుకు న్న ఇషాన్ కిషన్ ఒక్క మ్యాచ్‌లో మాత్రమే జట్టుకు అండగా నిలిచాడు. మిగతా అన్ని మ్యాచుల్లోనూ చె త్త ఆటతో నిరాశ పరిచాడు. జట్టుకు అండగా నిలుస్తాడని భావిస్తే ఇషాన్ మాత్రం అంచనాలకు తగినట్టు రాణించలేక పోయాడు. నితీశ్ కుమార్ రెడ్డి కూడా పేలవమైన బ్యాటింగ్‌తో సతమతమయ్యా డు. అతను కూడా పూర్తిగా నిరాశే మిగిల్చాడు. ఏ మ్యాచ్‌లోనూ తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేక పోయాడు. హెన్రిచ్ క్లాసెన్ ఒక్కడే కాస్త నిలకడగా బ్యాటింగ్ చేశాడు. మిగతా బ్యాటర్లు విఫలం కావడంతో సన్‌రైజర్స్‌కు నిరాశ తప్పలేదు.



## ఉత్కంఠ పోరులో గుజరాత్ గెలుపు

ముంబయి-గుజరాత్ జట్ల మధ్య వాంఖడే స్టేడియంలో జరిగిన ఐపిఎల్ మ్యాచ్‌కు పలుమార్లు వర్షం అడ్డంకిగా నిలిచింది. ముంబయి నిర్దేశించిన 156పరుగుల లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించే దిశగా వెళ్తున్న గుజరాత్ విజయావకాశాలపై వరణుడు పలుమార్లు నీళ్లు చల్లాడు. తొలిసారి వర్షంతో నిలిచే సమయానికి గుజరాత్ డిఎల్ఎస్‌లో ముందుండగా.. రెండోసారి వర్షం అడ్డంకిగా నిలిచే సమయానికి గుజరాత్ 5పరుగులు వెనుకబడింది. ఆ సమయానికి గుజరాత్ 12బంతుల్లో 24 పరుగులు చేయాల్సి ఉంది. అర్ధరాత్రి 12.30గంటలకు మ్యాచ్ తిరిగి ప్రారంభం కాగా.. డిఎల్ఎస్ పద్ధతిపై 6బంతుల్లో 15పరుగులు చేయాల్సిందిగా అంపైరన్లు నిర్ణయించారు. ఆ దశలో తెవాటియా తొలి బంతికి ఫోర్ కొట్టగా.. మూడో బంతికి కోర్ట్జే మూడో బంతికి సిక్సర్ కొట్టాడు. ఆ తర్వాత కోర్ట్జే ఔటైనా.. చివరిబంతికి అర్షాద్ ఖాన్ సింగిల్ తీసి మ్యాచ్‌ను ముగించాడు. దీంతో గుజరాత్ డిఎల్ఎస్ పద్ధతిపై 19ఓవర్లు ముగిసేసరికి 7వికెట్ల నష్టానికి 147పరుగులు చేసి విజయం సాధించింది. అంతకుముందు ముంబయి ఆటగాడు విల్ జాక్స్(53) అర్ధ శతకానికి తోడు సూర్యకుమార్ యాదవ్(35) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. చివర్లో బోష్(27) చెలరేగడంతో ముంబయి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 155పరుగులు చేసింది. ముంబయి ఒక దశలో 3వికెట్ల నష్టానికి 97 పరుగులతో పటిష్టంగా ఉన్నా.. మిడిల్ ఓవర్లలో సాయి కిశోర్(2/34), రషీద్ ఖాన్(1/21)ల విజృంభణతో వరుసగా వికెట్లు కోల్పోయింది. దాంతో, ఆ జట్టు స్కోర్ 130 దాటడమే గగనం అనిపించింది. కానీ, ఆల్‌రౌండర్ కార్బిన్ బోష్ డెత్ ఓవర్లలో ధనాధన్ ఆడాడు. ప్రసిధ్ కృష్ణ వేసిన 20వ ఓవర్లో వరుసగా రెండు సిక్సర్లు బాదాడు. ఆఖరి బంతికి దీపక్ చాహర్ బౌండరీ కొట్టడంతో ముంబయి గౌరవప్రద స్కోర్ చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబయిని ఓపెనర్లు ఆదుకోలేకపోయారు. ఫామ్‌లో ఉన్న ఓపెనర్ రియాన్ రికెల్టన్(2)ను సిరాజ్ ఔట్ చేశాడు. అయితే..ఆ తర్వాత బంతికే విల్ జాక్స్ ఇచ్చిన సులువైన క్యాచ్‌ను సుదర్శన్ నేలపాలు చేశాడు. లైఫ్ లభించడంతో జాక్స్ బౌండరీలతో రెచ్చిపోయాడు. అయితే.. డేంజరస్ రోహిత్ శర్మ(7)ను అర్షద్ పెవిలియన్ పంపాడు. ఆ తర్వాత వచ్చిన సూర్యకుమార్ యాదవ్(35)తో కలిసి జాక్స్ దంచేయగా ముంబయి 2 వికెట్ల నష్టానికి 56 పరుగులు చేసింది. గుజరాత్ స్పిన్నర్లను బాదేసిన ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 69 పరుగులు జోడించి ముంబయిని ఆదుకున్నారు.


## హర్మన్‌ప్రీత్ సేనకు పరీక్ష

ముక్కోణపు సిరీస్‌లో భారత మహిళలజట్టు చివరి లీగ్ మ్యాచ్ బుధవారం ఆడనుంది. టోర్నీలో భాగంగా తొలుత ఆడిన రెండు లీగ్ మ్యాచుల్లోనూ గెలిచి దాదాపు ఫైనల్‌కు చేరుకుంది అనుకున్నా%ౌ% ఆతిథ్య శ్రీలంకతో జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సేన్ అనూహ్యంగా ఓటమిపాలైంది. ఈ క్రమంలో దక్షిణాఫ్రికా మహిళలతో బుధవారం జరిగే చివరి లీగ్ మ్యాచ్‌లో గెలిస్తే హర్మన్‌ప్రీత్ సేనకు ఫైనల్ బెర్త్ ఖాయం కానుంది. మిగిలిన జట్లతో పోల్చిచూస్తే భారత్‌కు మెరుగైన రన్‌రేట్ కలిగి ఉంది. మరోవైపు దక్షిణాఫ్రికా మహిళలు ఆడి రెండు లీగుల్లోనూ ఓడి ఫైనల్ బెర్త్ నుంచి దాదాపు నిష్క్రమించినా.. ఆ జట్టు భారత్, శ్రీలంకతో ఒక్కో మ్యాచ్ ఆడాల్సి ఉంది. భారత్ మూడు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. శ్రీలంక కూడా మూడింట రెండు విజయాలు సాధించి, రన్‌రేట్ విషయంలో భారత్ కంటే వెనుకబడి రెండో స్థానంలో ఉంది. సౌతాఫ్రికా జట్టు ఆడిన రెండు మ్యాచ్‌ల్లో పరాజయాలు ఎదుర్కొని చివరి స్థానంలో నిలిచింది. శ్రీలంకతో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 275 పరుగులు చేయగా.. ఆ లక్ష్యాన్ని లంక 5 బంతులు మిగిలుండగానే 7 వికెట్లు కోల్పోయి ఛేదించింది. తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు 11న జరిగే ఫైనల్లో టైటిల్‌కై తలపడనున్నాయి.



## కెప్టెన్సీ వదిలేయడానికి కారణం అదే

2021 ప్రపంచకప్ తర్వాత టీం ఇండియా కెప్టెన్సీ బాధ్యతల నుంచి విరాట్ కోహ్లీ తప్పుకున్నాడు. ఆ తర్వాత దక్షిణాఫ్రికా జట్టుతో ఓటమి తర్వాత అతను టెస్ట్ కెప్టెన్సీ నుంచి కూడా వైదొలిగాడు. అనంతరం జరిగిన ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు కెప్టెన్సీ నుంచి కూడా అతను తప్పుకున్నాడు. అయితే విరాట్ ఇలా చేయడం అప్పట్లో సంచలనంగా మారింది. అసలు అతను ఎందుకు అలా చేశాడా? అని అంతా అనుకున్నారు. తాజాగా విరాట్ కోహ్లీ ఈ విషయంపై క్లారిటీ ఇచ్చాడు. 'ఆర్సిబి బోల్డ్ డైరీస్' పాడ్‌కాస్ట్‌లో అతను ఈ విషయం గురించి మాట్లాడాడు. తాను ఒక దశలో తీవ్ర ఒత్తిడి గురయ్యానని విరాట్ వెల్లడించాడు. భారత జట్టుకు 7-8 సంవత్సరాలు, ఆర్‌సిబికి 9 సంవత్సరాలు కెప్టెన్‌గా ఉన్న సమయంలో తను ఆడిన ప్రతీ మ్యాచ్‌లో తన బ్యాటింగ్‌పై అంచనాలు ఉండేవి అని పేర్కొన్నాడు. అదే తనలో ఒత్తిడి పెంచిందని తెలిపాడు. అందుకే కెప్టెన్సీ బాధ్యతల నుంచి బయటపడ్డానని.. ఇప్పుడు ప్రశాంతంగా పరుగులు చేస్తున్నానని అతను స్పష్టం చేశాడు. ఈ సీజన్‌లోనూ అతను చక్కగా పరుగులు చేయగలుగుతున్న అని పేర్కొన్నాడు.



జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem

# వీరమల్లుకున్న ఇరకాటం అదొక్కటే



షూటింగ్ అయిపోయింది ఇంకే టెన్షన్ లేదని హరిహర వీరమల్లు వెంటనే రిలాక్స్ అవ్వడానికి లేదు. ఎందుకంటే అసలైన సవాల్ విడుదల రూపంలో ఉంది. అమెజాన్ ప్రైమ్ తో చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం మే 30 థియేటర్ రిలీజ్ జరిగిపోవాలి. అదే జరిగితే టీమ్ మీద విపరీతమైన ఒత్తిడి నెలకొంటుంది. ఎందుకంటే ఇరవై రెండు రోజుల్లో హైప్ మార్చేయడం అంత సులభం కాదు. ప్రేక్షకుల సంగతేమో కానీ అసలు అభిమానుల్లోనే సినిమా మీద హైప్ పెద్దగా లేదు. అసలు కంటెంట్ ఎక్స్ ట్రాడినరిగా ఉందని, ట్రైలర్ చూశాక అందరి అభిప్రాయాలు మారిపోతాయని టీమ్ అంటోంది. దానికీ డేట్ ఫిక్స్ చేయాలి.ఒకవేళ ప్రైమ్ కనక వాయిదాకు ఒప్పుకుంటే జూన్ 12 విడుదల చేయాలనేది నిర్మాత ఏఎం రత్నం ప్లాన్. ఇవాళ ముంబైలో దీనికి సంబంధించి చర్చలు జరగబోతున్నట్టు సమాచారం. ఫ్యాన్స్ కోరుకుంటున్నది కూడా ఇదే. మే 30 ఇప్పుడున్న పరిస్థితుల్లో అంత సేఫ్ కాదు. పైగా సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం ఎప్పుడు ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందో అంతు చిక్కడం లేదు. అలాంటప్పుడు ఇంకొంచెం లేట్ కావడం మంచిదే. ఎలాగూ విజయ్ దేవరకొండ కింగ్ డమ్ మే 30 ఉంది కాబట్టి దానికి దారి వదిలినట్టు ఉంటుంది. రత్నం ఎలాంటి కబురు తీసుకొస్తారనే దాని గురించి అందరూ ఎదురు చూస్తున్నారు. టీజర్ కాకుండా నేరుగా ట్రైలర్ లాంచ్ చేయబోతున్నారని మరో సమాచారం. అదెప్పుడనేది రిలీజ్ డేట్ మీద ఆధారపడి ఉంటుంది. పబ్లిసిటీ పరంగా ఎలాంటి ప్లానింగ్ చేసుకోవాలనే దాని గురించి కొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తారట. ప్యాన్ ఇండియా విడుదల కాబట్టి ఈవెంట్లు, ఇంటర్వ్యూలు అవసరమవుతాయి.


# వార్ 2 ఇంకా ఆలస్యమా




ఈ సంవత్సరం ఇండియన్ సినిమా బిగ్గెస్ట్ క్లాష్ గా ట్రేడ్ అభివర్ణిస్తున్న ఆగస్ట్ 14 జరిగే కూలీ వర్సెస్ వార్ 2 కోసం ప్రేక్షకులు విపరీతమైన ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. సరిగ్గా ఇంకో 100 రోజుల్లో ఈ దిగ్గజాల యుద్ధాన్ని చూడబోతున్నాం. ప్రమోషన్ల పరంగా కూలి రెండు మూడు అడుగులు ముందే ఉండటం జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ఫ్యాన్స్ ని ఖంగారు పెడుతోంది. తాజాగా కూలీ కౌంట్ డౌన్ టీజర్ వదిలారు. మొహాలు చూపించకుండా హీరోల బ్యాక్ షాట్స్ చూపించి అనిరుద్ రవిచందర్ అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో అంచనాలు ఎక్కడికో వెళ్లేలా కట్ చేశారు. రజినిని మాత్రమే కొంతమేర రివీల్ చేశారు.దీనికన్నా ముందు పాట ప్రోమో, అనౌన్స్ మెంట్ వీడియో, ఫస్ట్ లుక్ పోస్టర్స్ ఇలా కూలికి సంబంధించిన కంటెంట్ బాగానే వచ్చింది. కానీ వార్ 2లో తారక్, హృతిక్ ఎలా ఉంటారో కూడా చూపించలేదు. కనీసం ఒక్క ఇమేజ్ బయటికి రాలేదు. పాటల సంగతి తర్వాత కనీసం ఒక చిన్న టీజర్ వచ్చినా అభిమానులు పండగ చేసుకుంటారు. కానీ యాష్ రాజ్ ఫిలింస్ నిమ్మకు నీరెత్తనట్టు ఉంది. హడావిడి లేదు. హంగామా లేదు. సైలెంట్ గా పోస్ట్ ప్రొడక్షన్ పనులు చేసుకుంటోంది. ఇంకొక్క పాట బాలన్స్ ఉండటంతో త్వరలోనే ఇద్దరు హీరోల కాంబోలో దాన్ని షూట్ చేయబోతున్నారు. ఈ నెలాఖరుకి పూర్తవ్వొచ్చు. కంటెంట్ పరంగా పోల్చుకుంటే రెండు సినిమాలు నువ్వా నేనా అనే స్థాయిలో ఉన్నాయి. కూలిలో రజనీకాంత్, నాగార్జున, ఉపేంద్ర, అమీర్ ఖాన్ ఊరిస్తుండగా వార్ 2లో జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ల కాంబో హైప్ ని ఎక్కడికో తీసుకెళ్తోంది.

# మోక్షజ్ఞ కోసం ఇంకో ఏడు నెలలు

ఎదురుచూసి చూసి అలిసిపోయిన నందమూరి అభిమానులు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం ఇంకొంత కాలం ఎదురు చూడక తప్పేలా లేదు. గత ఏడాది ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ఒక సినిమా ప్రకటించాక ఆగిపోయిన సంగతి తెలిసిందే. ఈ కాంబో వస్తే బాగుంటుందని ఫ్యాన్స్ భావించారు కానీ జరగలేదు. ఇప్పుడింకో ఏడు నెలలు వెయిటింగ్ చేయక తప్పదని లేటెస్ట్ అప్డేట్. ప్రస్తుతం శిక్షణ మొత్తం పూర్తి చేసుకున్న మోక్షజ్ఞ ఫిజికల్ ఫిట్ నెస్ కోసం మరికొంత సమయం తీసుకోబోతున్నాడట. ఈలోగా దర్శకుడు, బ్యానర్, కథకు సంబంధించి బాలకృష్ణ కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్టుగా చెబుతున్నారు. గౌతమిపుత్ర శాతకర్ణి, ఎన్టీఆర్ కథానాయకుడు, ప్రజానాయకుడు తీసిన దర్శకుడు క్రిష్ చేతికి మోక్షజ్ఞ ఎంట్రీ బాధ్యతని ఇవ్వబోతున్నట్టు ఇన్ సైడ్ టాక్. ఆదిత్య 369 సీక్వెల్ గా బాలయ్య సిద్ధం చేసుకున్న ఆదిత్య 999 స్టోరీ ద్వారా ఈ లాంచ్ జరగాలని కోరుకుంటున్నారట. నిజానికిది స్వీయ దర్శకత్వంలో తీయాలనేది బాలకృష్ణ ముందు అనుకున్న ప్లానింగ్. కానీ వరస హిట్లతో కెరీర్ దూసుకుపోతున్న టైంలో డైరెక్షన్ ని నెత్తి మీద వేసుకుంటే ఒత్తిడి పెరిగి లేనిపోని చిక్కులు వస్తాయని భావించి ఆ మేరకు క్రిష్ తో సంప్రదింపులు జరిగి దాదాపు లాక్ చేసే దిశగా నిర్ణయం తీసుకున్నట్టుగా చెబుతున్నారు. డిసెంబర్ నుంచి మొదలవ్వొచ్చు. ఇది నిజమైతే బాలయ్య అభిమానులకు గుడ్ న్యూసే. ఆదిత్య 369 కొనసాగింపు కోసం ఫ్యాన్స్ ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నారు. ఇటీవలే రీ రిలీజ్ చేసినప్పుడు అదే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పుడా దిశగానే ప్రణాళిక సిద్ధం కావడం విశేషం. ఆదిత్య 999లో మోక్షజ్ఞతో పాటు బాలయ్య కూడా ఉంటారట. తండ్రి కొడుకుల కాంబో అంటే అంతకన్నా కావాల్సింది ఏముంటుంది. ఇప్పటికే లేట్ చేసిన మోక్షజ్ఞ వచ్చి రాగానే సినిమాలు వేగంగా చేయడం మీద ఎక్కువ దృష్టి పెట్టాలి. ఏడాదికి ఒకటి లేదా రెండేళ్లకు ఒకటి తరహాలో కాకుండా నాన్న వేగాన్ని అందిపుచ్చుకుని ఎక్కువ సినిమాల్లో నటించడం ముఖ్యం.





జూ7

'సింగిల్' నవ్వుల సినిమా

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెన్‌మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్ బ్యా నర్ లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీల క పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు ద ర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిలమ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. సింగిల్ సినిమా మే 9న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీ రోయిన్ కేతిక శర్మ మీడియాతో మాట్లాడుతూ "ఈ సినిమాలో పూర్వా అనే క్యారెక్టర్ లో కనిపిస్తా ను. ఈ కథలో ఎమోషన్ నా క్యారెక్టర్ ద్వారానే వస్తుంది. కొన్ని సీరియస్ ఎలిమెంట్స్ ఉన్నప్పటికీ ఇది అవుట్ అండ్ అవుట్ రొమాంటిక్ కామెడీ ఎం టర్‌టైనర్. ఈ సినిమాలో లవ్ స్టోరీ కూడా చాలా ఆసక్తికరంగా ఉంటుంది. -శ్రీ విష్ణు కామెడీ టైమిం గ్ చాలా యూనిక్ గా ఉంటుంది. ఇవానా వెరీ బ్యూటిఫుల్ గర్ల్. ఆన్ స్క్రీన్ లో మా మధ్య ఒకటి రెండు సీన్స్ ఉన్నాయి. డైరెక్టర్ కార్తీక్ రాజు ఈ సి నిమాని హైలీ ఎంటర్‌టైనింగ్ మూవీగా తీర్చిదిద్దా రు. కామెడీ చేయడం అంత సులభం కాదు. ఇందులో ఇంటర్వెల్ బ్యాంగ్ నాకు చాలా ఛాలెంజింగ్‌గా అనిపించింది. ప్రేక్షకులకి కావలసిన నవ్వు లు పంచే సినిమా ఇది. 'సింగిల్' నాకు స్పెషల్ మూవీ. ఇక ప్రస్తుతం – హిందీలో ఒ క సినిమా చేస్తున్నాను. అలాగే తమిళ్, తెలుగు బై లింగ్వల్ ఒకటి చేస్తున్నాను. ఇంకొన్ని ప్రాజెక్ట్ కూడా ఉన్నాయి"అని అన్నారు.

# అన్న కొడుకు ఎంట్రీకి మహేష్ బాబు ప్లానింగ్



ఘట్టమనేని కుటుంబం నుంచి మరో హీరో ఎంట్రీకి రంగం సిద్ధమవుతోంది. మహేష్ బాబు అన్నయ్య రమేష్ బాబు కొడుకు జయకృష్ణను లాంచ్ చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్టు సమాచారం. కీలకమైన ఈ బాధ్యతను మంగళవారం దర్శకుడు అజయ్ భూపతికి ఇచ్చినట్టు ఫిలిం నగర్ టాక్. రాజకుమారుడుతో మహేష్ ని సోలో హీరోగా ఇండస్ట్రీకి పరిచయం చేసిన నిర్మాత అశ్విని దత్ ఈ ప్రాజెక్టు టేకప్ చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలిసింది. కథ ఓకే అయ్యిందని, స్క్రిప్ట్ తయారు చేసే పనిలో ఉన్నారని, ఎస్ఎస్ఎంబి 29కి బ్రేక్ ఇచ్చారు కాబట్టి మహేష్ ప్రస్తుతం ఈ పనులు పర్యవేక్షిస్తున్నట్టు తెలిసింది.ఇంత పర్సనల్ గా మహేష్ శ్రద్ధ తీసుకోవడానికి కారణాలు అనేకం. తనకన్నా ముందు హీరోగా తెరంగేట్రం చేసిన రమేష్ బాబు అభిమానుల అంచనాలకు తగ్గట్టు ఎక్కువ కాలం హీరోగా కొనసాగలేదు. సూపర్ స్టార్ కృష్ణ తనవంతుగా పద్మాలయ బ్యానర్ మీద చాలా సినిమాలు తీశారు కానీ వాటిలో సక్సెస్ అయినవి తక్కువ. దీంతో రమేష్ నటన నుంచి విరమించుకుని ఇతర వ్యాపారాలు, నిర్మాణం వైపు వెళ్లిపోయారు. అన్నయ్య నట ప్రయాణం అలా అసంపూర్ణం కావడంతో పాటు వారసుడిని తెరమీద చూడక ముందే కన్నుమూయడం మహేష్ బాబుని జయకృష్ణ మీద ప్రత్యేక ఫోకస్ పెట్టేందుకు దారి తీశాయి. అధికారిక ప్రకటనతో పాటు పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. జయకృష్ణకు ఫ్యాన్స్ పరంగా మంచి మద్దతు దక్కే అవకాశాలు బోలెడు. కృష్ణ గారి మనవడు, మహేష్ అన్న కొడుకు, రమేష్ వారసుడు ఇలా నేరుగా రక్త సంబంధం ఉన్న హీరో కావడంతో సరైన నటన, కంటెంట్ తో వస్తే మటుకు ఖచ్చితంగా రిసీవ్ చేసుకుంటారు. సుధీర్ బాబుతో పోల్చుకుంటే జయకృష్ణకు సపోర్ట్ ఎక్కువ రావడం సహజం. అందం, రూపంలో మహేష్ కు కాస్త దగ్గరగా అనిపించే జయకృష్ణ ఇప్పటికే నటన, డాన్స్, ఫైట్స్ తదితర అంశాల్లో శిక్షణ తీసుకున్నాడని సమాచారం. ఒక పెద్ద ఈవెంట్ ద్వారా ఓపెనింగ్ చేయొచ్చని టాక్.

# చిన్న ఫ్యామిలీ పెద్ద రచ్చ చేస్తోంది



అదేమీ పాతిక కోట్లు రెమ్యునరేషన్ తీసుకునే హీరో నటించిన సినిమా కాదు. పోనీ దర్శకుడికి ప్యాన్ ఇండియాలు తీసిన అనుభవం ఉందా అంటే అదీ లేదు. పట్టుమని పాతికేళ్ళు లేని కుర్రాడు. క్యాస్టింగ్ లో రకరకాల భాషలకు చెందిన ఆర్టిస్టులతో కలర్ ఫుల్ గా ఉందాని అడిగితే సమాధానం నో. మొత్తం అరవ నటీనటులే. అయినా సరే టూరిస్ట్ ఫ్యామిలీ ఈ పరిమితులన్నీ దాటుకుని వసూళ్ల రచ్చ చేస్తోంది. మొన్న శుక్రవారం సూర్య రెట్రో, నాని హిట్ 3 ది థర్డ్ కేస్ తో పాటు విడుదలైన ఈ చోటా ఎంటర్ టైనర్ కేవలం తమిళంలో మాత్రమే రిలీజైనప్పటికీ కలెక్షన్ల పరంగా వీక్ డేస్ లో మిగిలిన వాటిని డామినేట్ చేస్తోంది.సోమవారం బుక్ మై షో ట్రెండ్స్ గమనిస్తే టూరిస్ట్ ఫ్యామిలీకి నిన్న 66 వేల టికెట్లు అమ్ముడుపోగా, హిట్ త్రీకి 59 వేలు, రెట్రోకి 35 వేల టికెట్లు సేలయ్యాయి. కేవలం ఒక భాషలోనే రిలీజ్ చేసిన చిన్న చిత్రం ఇంత రచ్చ చేస్తే మల్టీ లాంగ్వేజెస్ లో వచ్చిన మిగిలిన రెండూ దానికన్నా కింది స్థాయిలో ఉండటం గమనార్హం. ఇటీవలి కాలంలో నిర్మాతలు తమ సినిమాలు బాగా ఆడకపోతే ఆ నెపాన్ని సీజన్, రివ్యూలు, క్రికెట్, ఎండల మీదకు తోసేస్తున్నారు తప్ప తమ లోటుపాట్లని విశ్లేషించుకోవడానికి ఇష్టపడటం లేదు. కానీ ప్రేక్షకులు ఏం కోరుకుంటున్నారో చాలా స్పష్టంగా టూరిస్ట్ ఫ్యామిలీ, హిట్ 3 నిరూపిస్తున్నాయి. ఇప్పుడీ స్మాల్ సెన్సేషన్ ని కొనేందుకు టాలీవుడ్ నుంచి పోటీ ఏర్పడిందని సమాచారం. కొందరు డబ్బింగ్ హక్కుల కోసం సంప్రదిస్తుండగా మరికొందరు రీమేక్ రైట్స్ అడుగుతున్నారట. ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని వినికిడి. ఒకవేళ అలా చేసే పనైతే అనువాదం చేయడమే ఉత్తమం. ఎందుకంటే ఒరిజినల్ వెర్షన్ లో ఉన్న సోల్ ని తెలుగులో మళ్ళీ పునఃసృష్టించడం కష్టం. పైగా శ్రీలంక వలసవాదుల ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్ కాబట్టి అంత ఈజీగా కనెక్ట్ కాదు. కామెడీ, ఎమోషన్స్ సరైన రీతిలో బ్యాలన్స్ చేయగలిగితే ఎంత గొప్ప ఆదరణ దక్కుతుందో టూరిస్ట్ ఫ్యామిలీ గొప్ప ఉదాహరణగా నిలుస్తోంది. అందుకే కంటెంటే కింగు.

# తొమ్మిదేళ్లకు దక్కిన 'మెగా' అవకాశం

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడి కలయికలో తెరకెక్కబోయే సినిమా షూటింగ్ ఈ నెల మూడో వారంలో ప్రారంభం కానుంది. పూజా కార్యక్రమాలు, ఓపెనింగ్ అయిపోయింది కాబట్టి నేరుగా సెట్స్ లోకి వెళ్ళిపోతారు. ఫైనల్ వెర్షన్ లాక్ చేసేసిన రావిపూడి క్యాస్టింగ్ ని దాదాపు కొలిక్కి తెచ్చేశాడు. ముందు నుంచి ప్రచారం జరిగినట్టు మెయిన్ హీరోయిన్ నయనతారనే. అధికారికంగా ఇప్పుడప్పుడే ప్రకటన చేయకపోవచ్చు. భారీ రెమ్యునరేషన్ డిమాండ్ చేసినప్పటికీ పాత్ర ప్రాధాన్యం దృష్ట్యా నిర్మాణ సంస్థ సానుకూలంగా స్పందించినట్టు తెలిసింది. ఇక రెండో కథానాయికగా క్యాథరిన్ త్రెస్సా ఓకే అయ్యింది.అయితే ఇక్కడో చిన్న ఫ్లాష్ బ్యాక్ చెప్పుకోవాలి. చిరంజీవి సరసన నటించే అవకాశం క్యాథరిన్ కు 2017లోనే వచ్చింది. మెగా కంబ్యాక్ ఖైదీ నెంబర్ 150 కోసం వివి వినాయక్ తొలుత ఆమెనే అనుకున్నారు. కానీ సుష్మితతో వచ్చిన విబేధాల కారణంగా క్యాథరిన్ ని తప్పించి కాజల్ అగర్వాల్ ని తీసుకున్నారనే ప్రచారం మీడియాలో జరిగింది. అయితే దీన్ని సమర్థిస్తూ లేదా ఖండిస్తూ ఎవరూ ఎలాంటి స్టేట్ మెంట్ ఇవ్వలేదు. సో నిజమే అనుకున్నారందరూ. కట్ చేస్తే తొమ్మిది సంవత్సరాల తర్వాత క్యాథరిన్ తిరిగి ఛాన్స్ దక్కించుకోవడం విశేషమే. పేరుకి సెకండ్ హీరోయినే అయినా చిరుతో ఒకటి రెండు పాటలు ఉండొచ్చని అంటున్నారు. కథకు సంబంధించి లీక్స్ లేకపోవడంతో అభిమానుల్లో ఇది ఎలాంటి కథ అయ్యుంటుందనే ఆసక్తి విపరీతంగా ఉంది. గ్యాంగ్ లీడర్, ఘరానా మొగుడు, రౌడీ అల్లుడు స్థాయి వినోదాన్ని అనిల్ రావిపూడి పండించబోతున్నాడని ఇప్పటికే యూనిట్ సభ్యులు తెగ ఊరిస్తున్నారు.